నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శుక్రవారం | 28 జూన్ 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి

సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో జూన్ 30న జులై 1 తేదీన మండల కేంద్రంలో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులకు జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని ప్రస్తుత రాజకీయ నాయకులు సేవాభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. సీపీఐ(ఎం) పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వహిస్తుందని. జిల్లాలో అనేక ఉద్యమాలు నిర్వహించి పలు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేసిందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, కృష్ణారెడ్డి, అత్తిని శారద, అరుణ్ కుమార్, మండల కమిటీ సభ్యులు తాడూరు మల్లేశం, తేలు ఇస్తారి, బక్కేల్లి బాలకిషన్, ఆరుట్ల రవీందర్, కానుగుల రాజు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు



అక్రమట్టి వ్యాపారాన్ని అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

- హిటాచి సీజ్
- విధులకు ఆటంకం కల్గించిన ఇరువురు గ్రామస్తులపై కేసు నమోదుకు పోలీసులకు సిఫార్సు



నవతెలంగాణ-మనోహరాబాద్

గత మూడు రోజులుగా రాత్రివేళ అక్రమ మట్టి వ్యాపారాన్ని పరికిబండ గ్రామంలో యదేచ్ఛగా నిర్వహిస్తున్నారు. కాగా సమాచారం అందడంతో రెవెన్యూ అధికారులు మట్టి తరలింపును అడ్డుకొని హిటాచి యంత్రాన్ని సీజ్ చేసినట్టు మనోహరాబాద్ తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేయడానికి వెళ్లిన రెవెన్యూ సిబ్బందిపై గ్రామస్తులు దుర్భాషలాడడంతో వారిపై కేసు నమోదుకు పోలీసులకు సిఫారసు చేయడం జరిగిందని తెలిపారు. మనోహరబాద్ మండలం పర్కిబండ గ్రామ శివారు సర్వే నెం:209 లో అక్రమంగా మట్టి తరలిస్తున్నారని సమాచారం మేరకు రెవెన్యూ సిబ్బంది సుమారు రాత్రి 10 గంటల ప్రాంతంలో అక్రమ మట్టి తరలింపును అడ్డుకునే ప్రయత్నంలో హిటాచిని పట్టుకొని తమ అధీనంలోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆ తరువాత అక్కడి నుంచి పారిపోతున్న ట్రాక్టర్లను రెవెన్యూ సిబ్బంది పట్టుకునే ప్రయత్నం చేయగా పర్కిబండ గ్రామానికి చెందిన పిట్ల కృష్ణ, కుమ్మరి నాగేష్‌లు రెవెన్యూ సిబ్బంది పైకి వెళ్లి దుర్భాషలాడుతూ, దాడి చేయుటకు ప్రయత్నించినట్టు తెలిపారు. దాంతో ఇరువురిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయాలని సిఫారసు చేయడం జరిగిందని తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని తహశీల్దార్ హెచ్చరించారు.

దళిత మైనర్ బాలుడిపై దౌర్జన్యానికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్

నవతెలంగాణ-సంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం కేసారం గ్రామంలో ఏడవ తరగతి చదువుతున్న దళిత మైనర్ బాలుడిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. తమ చెట్టుకు కాసిన జామకాయలను తెంపుకున్నాడని ఆ గ్రామ పెత్తందారుడు రిటైర్డ్ టీచర్ మధుసూదన్ రెడ్డి, అతని కుమారుడు కలిసి కేసారం గ్రామంలో ఏడవ తరగతి చదువుతున్న దళిత మైనర్ బాలుడు బ్యాగరి యాదగిరి(12)ని తాళ్లతో కట్టేసి కాళ్లతో తన్ని కులం పేరుతో పరుష పదజాలంతో దూషించారన్నారు. ఇలాంటి చర్యలను చర్యను ప్రజలు ఖండించాలన్నారు. నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దౌర్జన్యం వెనక కులవివక్ష అంటరానితనం దాగి ఉందన్నారు. దళితుడు తమ చెట్టును ముట్టుకోవటమేమిటనే అగ్రకుల అహంకారాన్ని ప్రదర్శించారని విమర్శించారు. రోజురోజుకీ రాష్ట్రవ్యాప్తంగా దళితులపైన దౌర్జన్యాలు. దాడులు పెరుగుతున్నాయని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పరిరక్షించి, ఆ చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయలేకపోతే మరిన్ని దాడులు జరిగే ప్రమాదం ఉందన్నారు. ఈ ఘటనకు పాల్పడిన తండ్రి కొడుకులను తక్షణమే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపకపోతే సామాజిక ప్రజా సంఘాలు ప్రతిఘటిస్తాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నారుకు నీరులేదు.. పత్తికి పదునులేదు

- ముదురుతున్న నార్లు...వాడుతున్న పత్తి మొలకలు
- చినుకు జాడ లేక సాగని పంటల సాగు
- జలాశయాల్లోనూ నీటి ఎద్దడి...బోరుబావులే ఆధారమే
- వెనుకపట్టుపట్టిన వర్షాలతో మెట్ట పంటలకు దెబ్బ
- ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి, పత్తి పంటలపై తీవ్ర ప్రభావం





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

నారుకు నీరులేదు...పత్తికి పదునులేదు. నార్లు ముదిరిపోతుండగా పత్తి మొలకలు వాడిపోతున్నాయి. ఎర్ర నేలల్లో విత్తిన విత్తనాలు మొలకెత్తలేదు. చినుకు జాడ లేక ఖరీఫ్ పంటల సాగు ముందుకు సాగని పరిస్థితి. జలాశయాల్లోనూ నీటి ఎద్దడి నెలకొంది. బోరు బావుల ఆధారం కానున్నాయి. వర్షాభావ పరిస్థిల వల్ల ఉమ్మడి మెదక్ జిల్లాలో ఖరీఫ్ పంటల సాగుపై తీవ్ర ప్రభావం పడింది. వేసవి దుక్కులు దున్ని నార్లు పోసిన రైతులు వాన కోసం ఆకాశం వైపు ఎదురు చూస్తుంద్రు. పత్తి విత్తనాలు రెండు సార్లు విత్తుకోవాల్సి వచ్చింది. నేలలో పదును లేక గుంటుక తోలే పరిస్థితి లేక పత్తి చేళ్లల్లో కలుపు పెరిగిపోతుంది. వర్షాధారంగా సాగు చేసే మెట్ట పంటలన్నీ దెబ్బతినే పరిస్థితులు నెలకొన్నాయి.

> **నారుకు నీరులేదు...**
> **పత్తికి పదునులేదు. నార్లు ముదిరి పోతుండగా పత్తి మొలకలు వాడి పోతున్నాయి. ఎర్ర నేలల్లో విత్తిన విత్తనాలు మొలకెత్తలేదు. చినుకు జాడ లేక ఖరీఫ్ పంటల సాగు ముందుకు సాగని పరిస్థితి. జలాశయాల్లోనూ నీటి ఎద్దడి నెలకొంది. బోరు బావుల ఆధారం కానున్నాయి. వర్షాభావ పరిస్థిల వల్ల ఉమ్మడి మెదక్ జిల్లాలో ఖరీఫ్ పంటల సాగుపై తీవ్రప్రభావం పడింది. వేసవి దుక్కులు దున్ని నార్లు పోసిన రైతులు వాన కోసం ఆకాశం వైపు ఎదురు చూస్తుంద్రు. పత్తి విత్తనాలు రెండు సార్లు విత్తుకోవాల్సి వచ్చింది. నేలలో పదును లేక గుంటుక తోలే పరిస్థితి లేక పత్తి చేళ్లల్లో కలుపు పెరిగిపోతుంది. వర్షాధారంగా సాగు చేసే మెట్ట పంటలన్నీ దెబ్బతినే పరిస్థితులు నెలకొన్నాయి.**

ఉమ్మడి మెదక్ జిల్లాలో వానాకాలం పంటల సాగు ఆశాజనకంగా లేదు. నైరుతీ ప్రభావంతో ముందస్తుగా వర్షాలు కురిసినప్పటికీ జూన్ రెండో వారం నుంచి అసలే వానలు కురియడంలేదు. సంగారెడ్డి, మెదక్ రెండు జిల్లాల్లో జూన్ మాసంలో సాధారణ వర్షాపాతం కంటే ఎక్కువే వర్షాలు పడినట్లు రేయిన్‌గన్స్ నివేదికలు చెబుతున్నప్పటికీ తక్కువ రోజుల్లో ఎక్కువ వర్షాపాతం పడింది. సిద్దిపేట జిల్లాలో సాధారణ వర్షాపాతం పడినప్పటికీ ఎండలు, గాలుల వల్ల పంట పొలాలు తడారిపోయాయి. జూన్ పది నుచి అసలే వానలు పడకపోయే సరికి వాతావరణం పొడిగా మారి నేలలో పదును లేకుండా పోయింది. ఎర్ర నేలల్లో పత్తి విత్తులే మొలకెత్తలేదు. అక్కడో ఇక్కడో మొలిచినా అవి వాడుపట్టిపోతున్నాయి. వర్షాధారమైన మొక్కజొన్న, జొన్న, సజ్జ, పెరస, మినుము, కంది వంటి పంటల సాగు కూడా ప్రశ్నార్థమవుతోంది.

ముదురుతున్న నార్లు

ఖరీప్ సీజన్‌లో మూడు జిల్లాల్లో కలిపి 8,29 లక్షల ఎకరాల్లో వరి సాగు అవుతుందని అంచనా వేశారు. సిద్దిపేట జిల్లాలో 3.50 లక్షలు, మెదక్ జిల్లాలో 3.27 లక్షలు, సంగారెడ్డి జిల్లాలో 1.52 లక్షల ఎకరాల్లో వరి వేయాల్సి ఉంది. ఇప్పటికే పనులు జోరుగా సాగాల్సిన సమయంలో నీరు లేక రైతులు ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారు. జూన్ మొదట్లో వరి నార్లు పోశారు. వర్షాలు పడితే 25 నుంచి 30 రోజుల్లో నాట్లు వేయాల్సి ఉండే. ప్రస్తుత సీజన్‌లో వర్షాలు వెనుకపట్టు పట్టడంతో వరి నార్లు నీరు లేక చాలా చోట్ల ఎర్రబారిపోతున్నాయి. ప్రాజెక్టుల కింద నీటిని విడుదల చేసే పరిస్థితిలేదు. ప్రత్యామ్నాయంగా బోరు బావుల కింద రైతులు నార్లు పోశారు. కాల్వ కింద సాగు చేసే రైతులు కూడా వర్షాల ఆధారంగా దుక్కులు దున్ని నార్లు పోసుకున్నారు. జూన్‌లో ఆశించిన వర్షాలు కురిస్తే నార్లు పెరగడమే కాకుండా నాట్లు వేసుకునేందుకు పొలం దమ్ము చేసేందుకు వీలుంటదని రైతులు ఆశించారు. అయితే జూన్‌లో 20 రోజులుగా వర్షాలే పడట్లేదు. ఒకటి రెండు సార్లు పడినా అది ఓ మోస్తరు వర్షమే కావడం వల్ల వరి సాగుకు ఉపయోగపడలేదు. జులై మొదటి వారంలో వరి నాట్లు వేయాల్సిన సమయం. అప్పటి వరకు వర్షాలు సంవృద్ధిగా కురిస్తే తప్ప మూడు జిల్లాల్లోనూ వరి పంట సాగు అంచనా మేరకు అయ్యే అవకావముండదు. మెదక్ జిల్లాలో కొల్చారం, చిలిపిచెడు, కౌడిపల్లి, పాపన్నపేట, టేక్మాల్, పెద్దశంకరంపేట, మెదక్, హవేళీఘన్‌పూర్, శంకరంపేట వంటి ప్రాంతాల్లో రైతులు ఇప్పటికే నార్లు పోసి వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. బోరు బావుల్లో నీటి లభ్యత అధికంగా ఉన్న రైతులు మాత్రం వరి నాట్లు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. వర్షాలు పడితే తప్ప బోర్లు బాగా పోసే అవకాశంలేని రైతులు మాత్రం ఆకాశం వైపు ఎదురు చూస్తూ వరి నార్లకు నీటి తడులు పెడుతూ కాపాడుకుంటున్నారు. బోర్ల మోటర్ కింద దుక్కులు తడిసి దమ్ము చేసేంత నీటి లభ్యత ఉండదు. భాగా వర్షాలు పడితే దుక్కుల్లో నీరు చేరి దమ్ము చేసేందుకు వీలుంటది. ఆ తర్వాత బోరు నీటితో పొలాలు పారించుకుంటారు. వల్ల మూడు జిల్లాల్లోనూ వరి సాగుపై తీవ్ర ప్రభావం పడుతుంది.

వాడుపడుతున్న పత్తి మొలకలు

మూడు జిల్లాల్లోనూ పత్తి పంట తీవ్రంగా దెబ్బతింటుంది. సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లో పత్తి సాగు గణనీయంగా ఉంటుంది. సంగారెడ్డి జిల్లాలో 3.45 లక్షల ఎకరాల్లో సిద్దిపేట జిల్లాలో 2.15 లక్షల ఎకరాల్లో సిద్దిపేట జిల్లాలో 45 వేల ఎకరాల్లో పత్తి సాగు అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇప్పటికే ఆ మేరకు రైతులు పత్తి విత్తనాల్ని విత్తుకున్నారు. మే చివరి వారం, జూన్ మొదటి వారంలో కురిసిన వర్షాలకు రైతులు పత్తి విత్తనాలు వేశారు. మొదట్లో విత్తిన ప్రాంతాల్లో మొలకలొచ్చాయి. చివర్లో విత్తిన చోట మాత్రం విత్తనాలు మొలకెత్తలేదు. భూమిలో పదును ఉందని నాళ్లు తోలి విత్తనాలు విత్తిన తర్వాత వర్షాలు పడలేదు. తీవ్రమైన ఎండలు కాచాయి. దీంతో భూమి పై పొర గట్టిపడింది. భూమిలోంచి విత్తనం మొలకెత్తి పైకి చొచ్చుకుని వచ్చేందుకు వీలుగా నేలలో పదును ఉండాలి. అయితే వర్షాభావం వల్ల నేల పై భాగం గట్టిపడడంతో విచ్చుకున్న మొలకలు వంగి భూమిలోనే ఉండిపోయాయి. దీంతో రైతులు రెండో సారి కూడా విత్తనాల్ని విత్తుకున్నారు. ఆ తర్వా కూడా వర్షాలు పడట్లేదు. దీంతో పత్తి రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పత్తి మొలకలు ఎండల వల్ల వాడుపడుతున్నాయి. ఆకులు వేసి ఏపుగా పెరగాల్సిన పైర్లు వాడుపట్టి సాళ్లల్లోనే కనిపిస్తున్నాయి. మరో పక్క గుంటుకలు తోలేందుకు వీలుగా భూమిలో పదును ఉండకపోవడంతో కలుపు పెరిగి పత్తి మొలకలు పెరగట్లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎర్రనేలలు, ఇసుక నేలల్లో పత్తి మొలకలు పెరగట్లేదు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి, పత్తి పంటల సాగు

జిల్లా	వరి సాగు అంచనా	పత్తి సాగు అంచనా
సంగారెడ్డి	152000	345500
మెదక్	327113	45000
సిద్దిపేట	350000	200000
మొత్తం	829113	590500

పెరగని పచ్చిరొట్ట పైరు

వరి సాగు చేసే పొలాల్లో రైతులు పచ్చిరొట్ట విత్తనాలు వేశారు. వేసవి దుక్కులు దున్నిన వెంటనే పచ్చిరొట్ట విత్తనాల్ని తెచ్చుకున్నారు. విత్తనాల కొరత ఉండడంతో రైతులు చిన్నపాటి యుద్ధం చేయాల్సి వచ్చింది. తీరా విత్తనం తెచ్చి దుక్కుల్లో చల్లాక వర్షాలు వెనుకపట్టుపట్టాయి. దీంతో పచ్చిరొట్ట పైరు జానెడు సైజు కూడా పెరగట్లేదు. భూమిపైనే పైర్లు ఉండిపోయాయి. వర్షాలు పడితే పైరు ఏపుగా పెరుగుద్ది. వరి నాట్లు వేసే ముందే దుక్కిని దమ్ము చేసేది. వర్షాభావ పరిస్థితుల వల్ల పచ్చిరొట్ట పైర్లు కూడా పెరగని పరిస్థితి నెలకొంది.

వర్షాధార పంటలపై ప్రభావం

ఉమ్మడి మెదక్ జిల్లాలో వర్షాధార పంటల సాగు కూడా ప్రశ్నార్ధకమైంది. వరి సాగునీటి వనరుల ఆధారంగా సాగు చేస్తారు. పత్తి పంట వర్షాధారమైనదే అయినప్పటికీ పదిఇరవై రోజుల వరకు వర్షం పడకపోయినా తట్టుకోగలదు. అయితే వారం వారం తడి పెట్టాల్సిన కొన్ని పైర్ల సాగు ఇబ్బందిగా మారింది. ఈ ఏడాది పెరస, కంది, మినుము, ఉలువ, జొన్న, సజ్జ, మొక్కజొన్న వంటి పంటలు సకాలంలో సాగు చేయలేదు. వర్షాలు పడకపోయే సరికి చాలా చోట్ల రైతులు వర్షాధార పంటల విత్తనాలు వేసే విషయంలో ఆచితూచి అడుగేయాల్సి వచ్చింది. వర్షాలు బాగా పడితే ఇప్పటికే పెసర, కంది పైర్లు ఏపుగా పెరగాల్సి ఉండేది. పెసర 45 రోజుల్లో పంట దిగుబడి వచ్చేది. వర్షాల్లేక చాలా చోట్ల విత్తనాలు వేయలేదు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- 10 నెలల బకాయి వేతనాలు ఇవ్వకుంటే ఎలా బతకాలి ?
- కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా.. జీతాలు ఇవ్వకుంటే డిపిఓ ఆఫీస్ ముట్టడి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు

నవతెలంగాణ-సంగారెడ్డి

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. గాగ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీపీఓ, ఏవోకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జి.సాయిలు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, రాజాకీయ వేధింపులు ఆపాలన్నారు. ఈఎస్ఐ అమలు చేయాలని, రెగ్యులర్‌గా వేతనాలు ఇవ్వాలని కోరారు. 6 నుంచి 10 నెలల వరకు జీతాలు ఇవ్వకుంటే ఎలా బతుకుతారని ప్రశ్నించారు. గ్రామంలో పారిశుధ్య పనులు, వీధిలైట్లు, చెట్లకు నీళ్లు పోయడం, పెంపకం వంటి అనేక పనులు చేస్తు గ్రామాన్ని అద్దంలా చేస్తున్నారన్నారు. గత తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులతో మల్టీ పర్పస్ విధానాన్ని అమలు చేయడం వల్ల రూ.9500 లతో సమయపాలన లేకుండా 12 గంటలు పని చేస్తున్నారన్నారు. వేతనాలు పెంచడం లేదన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చిందని అనేక ఆశలు పెట్టుకున్న గ్రామ పంచాయతీ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, నేరుగా కార్మికుల అకౌంట్‌లోకి వేతనాలు వేయాలని, ఆదివారం సెలవులు, పండుగ రోజూ సెలవులు, రెండు జతల బట్టలు, చెప్పులు, కొబ్బరి నూనె ఇవ్వాలన్నారు. కరోబర్, బిల్ కలెక్టర్‌లను పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సత్తయ్య, కార్యదర్శి దశరథ్, వెంకట్, రాజు, నగేష్, లక్ష్మి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే జీతాలు ఇవ్వాలి

- ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాలకు కరెంటు బిల్లులు చెల్లించకుండా సిద్దిపేట ప్రజలను బదనాం చేయడం న్యాయమా : ఎమ్మెల్యే హరీశ్ రావు
- భావోద్వేగాలతో చివరి జడ్పీ సమావేశం



నవ తెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైనా గ్రామపంచాయతీలకు నయా పైసా ఇవ్వలేదని, గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని ఎమ్మెల్యే హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖలలో జరిగిన పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ జీలుగా, ఇతర విత్తనాలు సకాలంలో అందక రైతుల ఇబ్బంది పడుతున్నారని, ఇతర జిల్లాలలో విద్యార్థులకు రెండు జతల దుస్తులు ఇస్తే సిద్దిపేట జిల్లాలో ఒక జత దుస్తులు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. మన ఊరు మనబడి పథకం ద్వారా పనులు పూర్తయిన బడులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఉపాధి హామీ ద్వారా మెటీరియల్ కాంపోనెంట్ డబ్బులను వెంటనే ఇప్పించాలని, కెనాల్ ద్వారా ఉన్న కాలువలలో గడ్డి, గరక, మట్టి ఉందని వాటిని వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్, అధికారులను కోరారు. గ్రామపంచాయతీలలో ఉన్న ట్రాక్టర్ల కిస్తీలను వెంటనే చెల్లించాలని, కరెంటు బిల్లులు చెల్లించాలని, అంగన్వాడీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరారు. అత్యధికంగా సిద్దిపేట జిల్లా ప్రజలు విద్యుత్ బకాయిలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అన్నారని, కొన్ని పత్రికలు కథనాలు కూడా ప్రచురించాయని, సిద్దిపేట ప్రజలను బధనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, ఇరిగేషన్ ఇతర శాఖలలో పెండింగ్ లో ఉన్న కరెంటు బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తే అన్ని బకాయిలు ఉండవన్నారు. 200 లోపు యూనిట్లు కాల్చే వారికి ఒక రేషన్ కార్డుకు ఒకరే అర్హులని ప్రభుత్వం నిబంధనలు పెట్టిందని, కానీ చాలామంది అర్హులు మిగిలిపోయారని, కొత్త రేషన్ కార్డులను ఇచ్చి 200 లోపు యూనిట్ల జీరో బిల్లు అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డిలు మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుందని, అవసరమైన పోల్స్ ఇవ్వమంటే ఇవ్వడం లేదని, ప్రోటోకాల్ పాటించడం లేదని, అర్హత లేని వారు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభిస్తున్నారని అలా జరగకుండా చూడాలని కలెక్టర్‌ను కోరారు. జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ మాట్లాడుతూ కేసీఆర్ సహకార మూలంగానే తమకు ఈ పదవి లభించిందని, మంత్రి హరీష్ రావు కృషితో జిల్లాను అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఈ ఐదు సంవత్సరాల పదవీ కాలం తృప్తినిచ్చిందన్నారు. జెడ్పీటీసీలు, ఎంపీపీలు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల పదవి కాలంలో ప్రజాసేవ చేశామని, హరీష్ రావు సహకారంతో తమ మండలాలో ఉన్న సమస్యలు పరిష్కరించుకున్నామని, భావోద్వేగాల మధ్య మాట్లాడారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఎమ్మెల్సీలు కూర రఘోత్తంరెడ్డి, వంటేరు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమా అగ్రవాల్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నిమ్జ్‌లో భూమిలేని వ్యవసాయ కూలీలకు పునరావాసం కల్పించాలి

- 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిమ్జ్‌లో వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ఆదుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్
- కలెక్టరేట్ ఏఓకి బర్దీపూర్ వ్యవసాయ కూలీల వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి

నిమ్జ్‌లో భూమిలేని వ్యవసాయ కూలీలకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ(ం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. గురువారం నేషనల్ ఇన్వెస్ట్మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ (నిమ్జ్) పరిధిలోని ఝరాసంఘం మండలం బర్దిపూర్ గ్రామ వ్యవసాయ కూలీలు పునరవాసం కల్పించాలని కలెక్టరేట్ ఏవో పరమేశ్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్కల్, ఝరాసంఘం మండలాల్లో 12,600 ఎకరాలను నిమ్జ్ కోసం ప్రభుత్వం భూములను సేకరిస్తుందన్నారు. ఇప్పటికే రైతులు సరైన నష్టపరిహారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటు కోసం అనుమతులు ఇస్తుందని, దీంతో వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అనేక ఏళ్లుగా రైతుల వద్ద వ్యవసాయ కూలీలు పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. రైతుల భూములు లాక్కోవడంతో వ్యవసాయ కూలీలకు పని లేకుండా పోయిందన్నారు. గతంలో వ్యవసాయ కూలీలు హైకోర్టును ఆశ్రయిస్తే కూలీలకు న్యాయం చేయాలని హైకోర్టు తీర్పునిచ్చిందన్నారు. కానీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు ప్రభుత్వం చేపట్టలేదన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ కూలీలకును పునరావాసం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, నష్టపరిహారం, ఇండ్లు కట్టివ్వాలని, పెన్షన్లు ఇవ్వాలని, వస్తున్న పరిశ్రమలో వ్యవసాయ కూలీల కుటుంబాల వారికి ఉద్యోగావకాశాలు కల్పించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షంలో వ్యవసాయ కూలీలందరిని సమీకరించి వారికి న్యాయం జరిగేంతవరకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బాబురావు, వ్యవసాయ కార్మిక సంఘం ఝరాసంఘం మండల నాయకులు మనోహర్, జయమ్మ, బర్దిపూర్ గ్రామ వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
2
సంగారెడ్డి
శుక్రవారం | 28 జూన్ 2024 | www.navatelangana.com

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

- ఏపీలో ఇస్తున్నట్లు రూ.21వేలు ఇచ్చి పర్మినెంట్ చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

మున్సిపల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులుకు కనీస వేతనాలు రూ.26వేలకు పెంచాలని, ఆలోపు ఏపీలో ఇస్తున్నట్లుగా రూ.21వేలు వెంటనే ఇవ్వాలని, వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భగా మహీపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల చిన్న చూపు చూడటం సరైంది కాదని, తక్షణమే జీతాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని, లేనట్లయితే ఆందోళన ను ఉధృతం చేస్తామని అన్నారు. అనంతరం కమిషనర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందనారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కామయ్య, యశోదమ్మ, మోహన్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి, మనూర్, నాగల్‌గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్ మండలాలకు చెందిన 101 మంది కళ్యాణాలక్ష్మీ లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ చెక్కులు అందుకున్న ప్రతి ఒక్క లబ్దిదారునికి అభినందనలు తెలిపారు. లబ్ధిదారులు ఏ ఒక్కోరికి ఒక్క పైసా కూడా ఇవ్వవద్దని ఎవరైనా అడిగితే తన వద్దకు వచ్చి నేరుగా ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఎంఆర్‌ఓలకు, సిబ్బంది కూడా కళ్యాణాల్క్ష్మీ అప్లై చేసే ప్రాసెస్‌లో ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఇకపై బోగస్ అప్లికేషన్‌లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, మండలాల ఎంఆర్‌ఓలు, వివిధ మండలాల, గ్రామ నాయకులు పాల్గొన్నారు

రైతులకు ఎరువుల పంపిణీ



నవ తెలంగాణ - న్యాల్ కల్

ఖరీఫ్ సాగుకు రైతులకు అవసరమైన ఎరువులు వచ్చాయని రైతులు సద్వి‌ని యోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ తెలిపారు.న్యాల్‌కల్, హద్నూర్, ప్రాథమిక సహకార సంఘం కేంద్రంలో మండలంలో గల రైతులకు డీఏపీ రూ.1330, కాంప్లెక్స్ రూ.1130, యూరియా రూ.275 రైతులకు పట్టా పాస్ పుస్తకం , ఆధార్ కార్డు తీసుకోవచ్చి రైతులు తీసుకోగలరని సొసైటీ చైర్మన్‌లు సిద్ది లింగయ్యస్వామి, జగనాథ్ రెడ్డి తెలిపారు గురువారం పలు గ్రామాల రైతులు పంపిణీ చేశారు.

గ్రామ సభలో వచ్చిన అంశాలపై దర్యాప్తు

ఎంపీడీవో ఉమాదేవి



నవతెలంగాణ - గుమ్మడిదల

మండలంలోని బొంతపల్లి గ్రామంలో జరిగిన గ్రామ సభలో పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో ఉమాదేవి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వీరభద్ర నగర్ కాలనీలో ఒక్క రూములో సుమారు పదిమంది చొప్పున వివిధ రాష్ట్రాల కార్మికులు ఉంటూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు.ఉన్నటువంటి కార్మికుల ఆధార్ కార్డులు సంబంధిత వారి చిరునామా పత్రాలు ఎలాంటివి తీసుకోకుండా ఇంటి ఓనర్ అద్దెకివ్వడంతో ఎన్నో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వాటిని నివారించడానికి గ్రామ ప్రజాప్రతినిధులు అధికారులు ప్రతి ఇంటింటికి వెళ్లి వారి వివరాలు కచ్చితంగా పంచాయతీలో నమోదు చేసుకోవాలి. లేని పక్షాన ఇంటి ఓనర్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెంటనే ఎక్కడ ఇంటి ఓనర్ ఉన్నప్పటికీ వారి ఇల్లు బొంతపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నట్లయితే వారు వేరే వారికి అద్దెకు ఇచ్చినప్పుడు వారి పూర్తి వివరాలను పంచాయతీలో నమోదు చేయించుకోవాలని సూచించారు ఇది సమాచార వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లో కూడా నమోదు చేయించుకోవాలని తెలిపారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ఐ డీఎస్ రాజు, ఎంపీటీసీ నాగేందర్ గౌడ్, నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురభి కుమార్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్ చాంపియన్‌గా రఘువంశీ

- అభినందించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవ తెలంగాణ-సంగారెడ్డి

కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌గా నిలిచిన రఘువంశీని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ గురువారం అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ గత నెలలో పూణెలోని ఛత్రపతి శివాజీ స్టేడియం నందు జరిగిన ఆల్ ఇండియా కిక్ బాక్సింగ్ టోర్నమెంట్ లో 27 రాష్ట్రాలకు చెందిన బాక్సర్లు పోటీ పడగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన రఘువంశీ తండ్రి ముత్యం (హోమ్ గార్డ్), చాంపియన్‌గా నిలవడం జరిగిందని, హోమ్ గార్డ్‌గా విధులు నిర్వహిస్తూ తన కొడుకును చాంపియన్‌గా చూడాలన్న తన తండ్రి కల నెరవేరిందని అన్నారు. టోర్నమెంట్‌లో మొదటి బహుమతి పొంది చాంపియన్‌గా నిలిచిన రఘువంశీని ఎస్పీ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని,అందుకు తగిన అభ్యాసన చేయాలని సూచించారు.రఘువంశీ తండ్రి ముత్యం,అక్షర పాఠశాల సంగారెడ్డి నందు 6 వ తరగతి చదువుతూ,స్థానిక వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంగారెడ్డి నందు మాస్టర్ పోచయ్య వద్ద గత 2 సంవత్సరాలుగా శిక్షణ తీసుకోవడం జరుగుతుందన్నారు. రఘువంశీ విజయం వెనుక ఉన్న తన తండ్రి ముత్యం, మాస్టర్ పోచయ్య లను ఎస్పీ అభినందించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

-పర్యావరణాన్ని పరిరక్షించాలి
-మాజీ సర్పంచ్ ప్రకాశం చారి




నవతెలంగాణ - ఐడీఏ బొల్లారం

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని గడ్డపోతారం మాజీ సర్పంచ్ ప్రకాశం చారి పిలుపునిచ్చారు. గురువారం గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలో కిష్టయ్యపల్లి లోని గంధం పార్కులో ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశ్ చారి ఆధ్వర్యంలో వివేకానంద హై స్కూల్ గండిమైసమ్మకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి గంధం పార్కులో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్యం కారణంగా ఈ ప్రాంతం కలుషితం అయిందని అందుకొరకే చెట్ల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని చెట్లను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకట్ వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్ మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చెరువు కట్టు కాలువలకు మరమత్తులు చేపట్టాలి



నవతెలంగాణ-హత్నూర

చెరువు కట్టు కాలువలకు మరమత్తులు చేపట్టాలని రైతు రాజు గౌడ్ పేర్కొన్నారు.హత్నూర మండలం మల్కాపుర్ చెరువు కట్టు కాలువలను ఆయన గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నస్తీపూర్ శివారులోని మల్కాపుర్ గ్రామ చెరువు కట్టు కాలువలు పూర్తిగా ధ్వంసమైందన్నారు . దీంతో పొలాల్లోకి సాగు నీరు రావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.చెరువు పై ఆధారపడి చిన్నా,సన్నా కారు రైతులు వరి పంట సాగుచేస్తున్నారు. వీరందరికీ వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నారు.ఇట్టి విషయంపై నీటి పారుదల శాఖ ఏఈకి పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా నీటి పారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కట్టు కాలువలు మరమత్తులు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



కల్తీ చేస్తే కఠిన చర్యలు తప్పవు

- ఫుడ్ సేఫ్టీ పై నిర్లక్ష్యం తగదు ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్

నవ తెలంగాణ - పటాన్ చెరు

ఫుడ్ సేఫ్టీపై నిర్లక్ష్యం తగదని, కల్తీ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్ అన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి, కమీషనర్ ఫుడ్ సేఫ్టీ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో తనిఖీల్లో భాగంగా గురువారం మండలంలోని రుద్రారంలో ఉన్న శ్రీ వశిష్ట ఎడ్యుకేషనల్ ట్రస్ట్(శ్రీ చైతన్య జూనియర్ కళాశాల)లోని క్యాంటీన్‌ను అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 50 కిలోల 6బాగులు ఇడ్లీ రవ్వ గడువు తీరి ఉందని, యాలకులు, జాపత్రి, కస్తూరి మేతి లేబుల్ లేకుండా ఉండటం, ఆహార నిర్వాహకులకు హెడ్ గేర్లు, అప్రోన్స్ లేకపోవటం గమనించారు. ఫుడ్ హ్యాండ్లర్‌లకు వైద్య ధృవీకరణ, పరిశుభ్రత శిక్షణ లేకపోవటం, ప్రాంగణంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ ప్రదర్శించకపోవడం, ఆర్వో వాటర్ ప్లాంట్ ఉండటం గమనించారు, కానీ నీటి విశ్లేషణ నివేదిక లేకపోవటం గుర్తించారు. వంటగదిలో నేల మీద ఉన్న టైల్స్ విరిగిపోయి అందులోకి నీరు చేరటం, తెగులు నియంత్రణ నిర్వహణ లేకపోవటం వంటివి గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాసిరకం ఆహార పదార్థాలను, తేదీ ముగిసిన ఆహార పదార్థాలను ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, ఇతర ఆహార వ్యాపారస్తులను





హెచ్చరించారు.నమూనాలు సేకరించి ల్యాబ్‌కి పంపడం జరిగిందని, శ్రీ వశిష్ఠ ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌కు నోటీసులు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు ఆహార నిల్వలు గాని గడువు ముగిసిన విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వ్యాపారస్తులను హెచ్చరించారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- -మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ ముందు ధర్నా, కమిషనర్‌కు వినతిపత్రం
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వీ.ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-సదాశివపేట

మున్సిపల్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించే పీఆర్‌సీలో కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వీ.ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, జీతాలు పెంచాలని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా అనంతరం మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వీ.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు కావస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. మన పక్కకు ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులకు రూ.21వేలు జీతం ప్రతినెల ఇస్తున్న తెలంగాణ రాష్ట్రంలో మాత్రం చాలా తక్కువ వేతనం ఇస్తున్నారన్నారు. మార్కెట్లో విపరీతంగా నిత్యవసర సరుకులు పెరుగుతున్న మున్సిపల్ కార్మికులకు మాత్రం జీతాలు పెరగడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే రెండో పీఆర్‌సీ లో పెరిగిన ధరలకు మున్సిపల్ కార్మికులకు రూ.26వేలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు అనేక సంవత్సరాల నుంచి పనిచేస్తున్న పర్మినెంట్ కావడం లేదు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపాలిటీలో ఉన్న ప్రజలకు సేవ చేయడంలో మున్సిపల్ కార్మికులు ముందున్నారన్నారు కరోనా సమయంలో కూడా వారి ప్రాణాలు లెక్క చేయకుండా ప్రజలకు సేవ చేసిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. తక్షణమే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ.26 వేలు పెంచాలని అయినా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు అంజయ్య,రవి, బాల్రాజ్, శ్రీనివాస్, నర్సింలు, రాజు, దుర్గాప్రసాద్, మొగులమ్మ రుక్కమ్మ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్

- రావుస్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి
- విద్యార్థికి ఆన్ లైన్‌లో పిన్ నెంబర్‌ను జనరేట్ చేయాలి
- విద్యార్థి విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాలి



నవతెలంగాణ-సదాశివపేట

డీవైఎఫ్ఐ సంగారెడ్డిజిల్లా కార్యదర్శి అనిల్ పాఠశాల ముందు డీవైఎఫ్ఐ సంఘం ఆధ్వర్యంలో ధర్నా ,గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సదాశివపేట రావుస్ స్కూల్ ముందు విద్యార్థికి న్యాయం చేయాలని వెంటనే ఆన్ లైన్‌లో పిన్ నెంబర్‌ను నమోదు చేయాలని పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో ఉన్న, రావుస్ స్కూల్ యజమాన్యం 2022లో ప్రభుత్వ అనుమతి లేకున్నా విద్యార్థులను అడ్మిషన్‌తో చేర్చుకున్నారు. కానీ ఈ పాఠశాలకు 2023లో ప్రభుత్వం నుంచి అనుమతి లభించడం జరిగింది. ఏ విధంగా 2022లో విద్యార్థులు అడ్మిషన్ చేసుకున్నారని ప్రశ్నించారు. సుప్రీత్ అనే విద్యార్థి గవర్నమెంట్ స్కూల్ అనంతసాగర్ నుంచి రెండవ తరగతి పూర్తి చేసుకొని 2022లో రావుస్ స్కూల్లో మూడో తరగతిలో అడ్మిషన్ తీసుకున్నారు అయితే ఆ విద్యార్థి నాలుగో తరగతి వరకు రావుస్ స్కూల్ లోనే చదవడం జరిగింది. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో సీటు రావడంతో ఐదవ తరగతికి సంబంధించి టీ.సీ,బోనాఫైడ్ ఇచ్చారు, గాని పిన్ నంబర్ను ఇవ్వడం లేదు దీంతో ఆ విద్యార్థి రెసిడెన్షియల్ పాఠశాల వర్గల్ వారు పెన్ నెంబర్ లేనిది అడ్మిషన్ చేర్చుకోమని వాపస్ పంపించడం జరిగింది. ఈ విషయంపై పలుమార్లు విద్యా అధికారి దృష్టికి గాని యజమాన్యం దృష్టి తీసుకెళ్లిన స్పందించలేదు. దీంతో పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం పాఠశాల మేనేజ్మెంట్ 10 రోజుల్లో పిన్ నెంబర్ ఇస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. మేనేజ్మెంట్ గనుక ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా పిన్ నెంబర్ జారీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే డీవైఎఫ్ఐ యువజన,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తమని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విచ్చలవిడిగా ఫీజులను వసూళ్లకు పాల్పడుతూ అమాయక,మధ్యతరగతి తల్లిదండ్రుల ను,విద్యార్థులను మోసం చేస్తుంది.వేలాది రూపాయాలు ఫీజులు, పుస్తకాలు, బట్టలు వంటి వస్తువులను అధిక ధరలకు బలవంతం గా కొనాలని హుకుం జారీ చేస్తున్నారు ,ముక్కు పిండి వసూలు చేస్తుంది. అడ్మిషన్ చేసుకునే సమయంలో విద్యార్థుల పేర్లను తప్పుగా నమోదు చేస్తూ వేరే ప్రభుత్వ పాఠశాలలకు వెళ్తామంటే టీసీలు బోనాఫైడ్‌లు ఇవ్వకుండా ఆన్లైన్లో పేర్లను ఎక్కించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మేము వేలాదిరూపాలు కట్టలేము మాకు టీసీ ఇవ్వండి అని తల్లిదండ్రులు వెళ్తే స్కూలుకు స్కూల్ యజమాన్యం నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారు. కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని వెంటనే జిల్లా విద్యాధికారి స్కూలు యజమాన్యం పైన చర్యలు తీసుకొని విద్యార్థులకు టీసీలు ఇచ్చే సమయంలో అదనంగా రూ.2 వేలు, 3వేలు వసూళ్లకు పాల్పడడం దుర్మార్గమని అన్నారు. అలాగే ఈ యొక్క పాఠశాల జీవో నెంబర్ ఒకటికి విరుద్ధంగా నడుస్తున్న యజమాన్యం పైన చట్టపకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే స్కూలుకు అనుమతి ఉంటే రెండు పాఠశాలలను ఏ విధంగా కొనసాగిస్తారు అని సందర్భంగా ప్రశ్నించారు .ఈ యొక్క పాఠశాలల్లో విద్యార్థులకు రక్షణ లేకుండా ఉందని అన్నారు జిల్లా విద్యాధికారులు పాఠశాలలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ యొక్క పాఠశాల పైన చర్యలు తీసుకొని యెడల డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎం.శ్రీకాంత్, నాయకులు ప్రవీణ్, రాజు, రమేష్,శివ విద్యార్థి తండ్రి సురేందర్ పాల్గొన్నారు.

గంజాయి సాగు అక్రమ రావాణా చేస్తే క్రిమినల్ కేసులే

- మాదకద్రవ్యాలు దుర్వినియోగం చేస్తే సహించేది లేదు
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవ తెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

గంజాయి సాగు, అక్రమ రావాణా చేస్తే క్రిమినల్ కేసులు పెట్టాలని మాదకద్రవ్యాలు దుర్వినియోగం చేస్తే సహించేది లేదని, అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్ పోస్టులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అధికారులను ఆదేశించారు.గురువారం నారాయణఖేడ్ డీఎస్‌పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్) లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్‌లో వుండాలని,గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏవిధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి అనే విషయాలపై తగు సలహాలు,సూచనలు చేశారు. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ను త్వరితగతిన పూర్తి చేసి నేరస్తులను నాయస్థానం ముందు హాజరుపరచాలని సూచించారు. జిల్లాలో గంజాయి,మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నిర్మూలించాలని, అందుకు గ్రామాలలో, స్కూల్స్, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదక ద్రవ్యాలను వినియోగించడం వలన కలిగే దుష్పరిణామాల గురించి వివరించాలని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ క్రైమ్ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, నిరంతరం ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగించే విధంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. గతంలో గంజాయి సాగు, అక్రమ రవాణా చేసిన, అనుమానితులుగా ఉన్న వ్యక్తులకు ఎస్పీ కౌన్సిలింగ్ నిర్వహించి, గతంలో చేసిన తప్పులు పునరావృతం చేసినట్లైతే క్రిమినల్ కేసులు నమోదు చేసి, అవసరమైతే పీడీ యాక్ట్ కూడా నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో నారాయణఖేడ్ డీఎస్‌పీ వెంకట్ రెడ్డి, నారాయణఖేడ్, కంగ్టీ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, చంద్ర శేఖర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, సబ్ డివిజన్ ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

మురికి. రసాయన బట్టలను దేవాలయం వద్ద వేయడం సబబు కాదు





నవతెలంగాణ - గుమ్మడిదల

ప్రతిరోజు పరిశ్రమలో కార్మికులు రసాయన పెద్ద పదార్థాలు వారిపై పడకుండా వేసుకునే దుస్తులను గుమ్మడిదల బాలనగర్ ప్రధాన రహదారి పక్కన ప్రజలు సంచరిస్తున్న ప్రాంతంలో వేయడంతో దుర్వాసనలతో రహదారి నుంచి వెళ్లేవారు ఇబ్బందులకు గురవుతున్నారు. అక్కడే మల్లికార్జున స్వామి దేవాలయం ఉండటంతో స్వామి దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు హెటిరో పరిశ్రమ లేబుల్స్ ఉన్నటువంటి బట్టలను ఇలా వేశారని పరిశ్రమ మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ తమకు ఎలాంటి సంబంధం లేదంటూ దురుసుగా వ్యవహరచారు. ఇట్టి విషయంపై సంబంధిత పీసీబీ అధికారులు వెంటనే పరిశ్రమ యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరారు.

ఎంపీడీవోలతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎంపీడీవోలతో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తన క్యాంపు కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ అధికారులు, వివిధ శాఖలతో అధికారులతో కలిసి ఒకరికోకరు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు.పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో లకు సూచించారు. అక్రమ లేఅవుట్లుపై దృష్టి పెట్టాలని అక్రమ లేఅవుట్లులను ఉపేక్షించేది లేదు అని అన్నారు.గ్రామస్థాయిలో నీటి సమస్య రాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు తనిఖీలు చేసి విద్యార్థుల వసుతులు అడిగి తెలుసుకోవాలని అన్నారు.ప్రజల అవసరం మేరకు బస్సు వెళ్ళని మారుమూల గ్రామాల్లో విద్యార్థులను,ప్రజలను దృష్టిలో పెట్టుకొని బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు.వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సంపుల్లో ,వాటర్ పైపులో తాగునీటి సరఫరా పై ఎప్పటికీ అప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు యాదగిరి రెడ్డి, జ్యోతి లక్ష్మిలక్ష్మి,వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పదవీవిరమణ పొందిన నెలలోనే పించన్ పత్రాలు

- ప్రాంతీయ భవిష్యనిధి కమీషనర్ విశాల్ అగర్వాల్




నవ తెలంగాణ - పటాన్‌చెరు

పటాన్‌చెరు ప్రాంతీయ కార్యాలయం ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ తమ చందాదారులకు, పించను దారులకు చేరువయ్యే విధంగా ప్రతి నెల ప్రయాస్ పథకంలో భాగంగా పదవీవిరమణ పొందిన నెలలోనే చందాదారులకు పించన్ పత్రాలను మంజూరు చేస్తుందని ప్రాంతీయ భవిష్యనిధి కమీషనర్ విశాల్ అగర్వాల్ తెలిపారు. జూన్ నెలలో భాగంగా 30 మందికి పించన్లు మంజూరు చేయగా అందులో 11 మందికి పించను మంజూరు పత్రాలను గురువారం మదీనగూడ లోని మైహోం జ్యువెల్ అపార్ట్మెంట్ టవర్స్ వెల్ఫేర్ అసోసియషన్ ప్రాంగణంలో నిర్వహించిన నిధి ఆప్కెనికట్ 2.0 కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్యాలయ పరిధిలోని వేర్వేరు పరిశ్రమలలో పని చేసి రిటైర్డ్ అయిన చందాదారులు తమ పించను మంజూరు పత్రాలను అందుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ప్రాంతీయ భవిష్యనిధి కమిషనరు విశాల్ అగర్వాల్ మాట్లాడుతూ యాజమాన్యాలు, చందాదారులు తమకు పించను దరఖాస్తు ఫారమ్‌తో పాటుగా ఇతర సంబంధిత పత్రాలు జతచేసి సకాలంలో అందజేసిన యెడల వారికి రిటైర్డ్ అయిన నెలలోనే పించను మంజూరు పత్రాలను అందజేయడానికి తమ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎస్.కన్నా, సెక్షన్ సూపర్వైజర్ ఎస్.జానకి రామారావు, మైహోం జ్యువెల్ అపార్ట్మెంట్ టవర్స్ వెల్ఫేర్ అసోసియషన్ కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే అవినీతి

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

గత టీడీపీ, కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదని ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదని, అవినీతికి పాల్పడ్డారని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆరోపించారు.గురువారం నాడు బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో మంజూరు చేసిన రూ.13 కోట్లు నల్ల పోచమ్మ లిఫ్ట్ ఇరిగేషన్‌కు మంజూరు చేయడం జరిగిందని ఇప్పటివరకు పైపులైన్ వేయలేదని అన్నారు. అవే పైసలతో కాంట్రాక్టర్లను పిలిచి టెండర్లు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఇరిగేషన్ పథకంలను నీరుగారుస్తున్నారని అన్నారు బసవేశ్వర ప్రాజెక్టుకు మా హయంలో నిధులు కేటాయించామని ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని ఆరోపించారు వెంటనే పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు నల్లవాగు ప్రాజెక్ట్ రైతులకు నీళ్లు ఇవ్వకుండా ఆపుతున్నారని, నల్లవాగు ఫ్రంట్ ఫోర్ ప్రాజెక్టు.. నిజం సాగర్ ప్రాజెక్టుకు నీరు పోయే విధంగా చేస్తున్నారని అన్నారు.. డీపీఆర్ తొమ్మిది కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గతంలో 8 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు మంజూరు చేయడం జరిగింది.కానీ ఏ ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వలేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రూబీన నజీబ్. వైస్ చైర్మన్ పరశురాం, మనూరు మండల అధ్యక్షులు విఠల్ రావు, మాజీ ఎంపిటిసి ముజామిల్ తదితరులు పాల్గొన్నారు

జులై 20న గీతం 15వ స్నాతకోత్సవం



నవ తెలంగాణ - పటాన్ చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం,హైదరాబాద్ 15వ పట్టాల ప్రదానోత్సవం (స్నాతకోత్సవం) 2024 జులై 20వ తేదీన (శనివారం) నిర్వహించనున్నట్టు గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి .గుణశేఖరన్ వెల్లడించారు. గీతం హైదరాబాద్ ప్రాంగణంలో ఇంజనీరింగ్, మేనేజ్మెంట్, సైన్స్, ఫార్మసీ, హ్యుమానిటీస్, ఆర్కిటెక్చర్ కోర్సులను 2023-24 విద్యా సంవత్సరం నాటికి పూర్తిచేసిన విద్యార్థులు, డిగ్రీలు పొందడానికి అర్హులని, అందుకోసం జులై 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం గీతం వెబ్‌సైట్ ను సందర్శించాలని రిజిస్ట్రార్ సూచించారు.

ఎంఈఓ ఆఫీస్‌లో ఖాళీ కుర్చీ దర్శనం

ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా బాధ్యులు జగన్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలం ఎంఈఓ ఆఫీస్‌లో ఖాళీ కుర్చీకి వినతి పత్రం సమర్పిస్తూ ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా బాధ్యులు జగన్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా కనీసం ఎంఈఓ బుచ్చానాయక్ ఆఫీసుకు రావడంలేదని,పలుమార్లు వినతి పత్రాలు ఆఫీసు బాధ్యులకు ఇస్తున్నామని,వాటిపైన స్పందన లేకుండా పోయిందని వారు మండిపడ్డారు. మండలంలో అనేక విద్య ప్రైవేట్ విద్యా సంస్థలు నియమాలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పట్టించుకోవడం లేదు.ఎంఈఓ తీరు మార్చుకోలేని పక్షంలో మండలంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తూప్రాన్ డివిజన్ కార్యదర్శి కార్తీక్ ,నాయకులు వంశీ పాల్గొన్నారు.

వనమహోత్సవనాకి ఏర్పాట్లు



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

మండలంలో త్వరలో ప్రారంభం కానున్న వనమహోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు చురుకుగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలు, రహదారులకు ఇరువైపులా చెట్లను నాటేందుకు ఉపాధిహామీ కూలీలతో గుంతలు తీసే పనులు చేపడుతున్నారు. ఆయా గ్రామాలలో ఈజీఎస్ సిబ్బంది పనులను పర్యవేక్షిస్తున్నారు. ఆయా పనులను ఈజీఎస్ ఏపిఓ నవాజుద్దిన్ గురువారం పరిశీలించారు.

కొనసాగుతున్న మిషన్ భగీరథ సర్వే



నవతెలంగాణ- పెద్దశంకరంపేట

మండలంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు సక్రమంగా సరఫరా అవుతుందా లేదా అనే అంశంపై గ్రామకార్యదర్శులు సర్వే చేపడుతున్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి లబ్దిదారుడి ఆధార్, నల్లాను పరిశీలించి ఫోటోలను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నారు. శనివారంలోగా సర్వేను పూర్తి చేయనున్నట్లు ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా తెలిపారు.

మూగబోయిన ట్రాఫిక్ సిగ్నల్

- ప్రమాదాలు జరుగుతున్న పట్టింపు లేదా
- ఇష్టానుసారంగా ప్రయాణిస్తున్న ప్రయాణికులు
- సిగ్నల్ బాగు చేయించాలంటున్నా ప్రయాణికులు



నవ తెలంగాణ - నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తూప్రాన్, మెదక్ ,హైదరాబాద్ ,సంగారెడ్డి వెళ్లే మార్గంలో నలుగు వైపులా ఏర్పాటుచేసిన ట్రాఫిక్ సిగ్నల్ గత మూడు నెలల నుంచి పనిచేయకపోవడంతో ప్రయాణికులు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయకపోవడంతో ప్రయాణికులు ఇష్టానుసారంగా వాహనాలను నడపడంతో ఏమైనా ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. గత 15 రోజుల కిందట ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయకపోవడంతో లారీ,ఇన్నోవా వాహనం ఇష్టానుసారంగా రావడంతో ఒకదానికొకటి ఢీకొని ఇనోవా వాహనం ముందటి భాగం నుజ్జు నుజ్జు అయి పెద్ద ప్రమాదం తప్పిన సంఘటన ఉంది. మరోవైపు కొందరు వాహనాదారులు ట్రాఫిక్ సిగ్నల్ పడుతుందని వాహనాలను నిలుపుకొని ఎంతసేపు చూసిన ట్రాఫిక్ సిగ్నల్ పడకపోవడంతో ఎట్టకేలకు చూసిచూసి వాహనాలను అక్కడి నుండి తీసుకుపోతున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ ట్రాఫిక్ సిగ్నల్ బాగు చేయడంలో అధికారులు నిమ్మకు నీరే తిన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ సిగ్నల్ బాగు చేయించి వాహనాదారుల ఇబ్బందులను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

గొర్రె,మేకల మార్కెట్ ప్రారంభోత్సవం

- గొర్రె,మేకల పెంపకం దారులు
- సద్వినియోగం చేసుకోవాలి
- ఈవో బలరాం రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో ఈనెల 29వ తేదీన గొర్రె, మేకల మార్కెట్ ప్రారంభం కాబోతుందని ఈవో బలరాం రెడ్డి గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న గొర్ల,మేకల పెంపకం దారులు మీ మండలంలోని గొర్ల ,మేకల మార్కెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడో సుదీర ప్రాంతాలకు వెళ్లి అమ్ముకునే బదులు మీ మండలంలోని క్రయవిక్రయాలు జరిపి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. మెదక్ పాపన్నపేట్ మండలాలకు వెళ్లాలంటే రవాణా చార్జీలు అధిక భారమై నష్టం జరుగుతుండేదని మరోసారి గుర్తు చేశారు. గొర్ల, మేకల మార్కెట్ ప్రారంభం రోజే గొర్లు, మేకల సంత సై బజార్ వేలం వేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు మండల కేంద్రానికి చెందిన వ్యక్తులు ఎవరైనా సరే సై బజార్ వేలంలో పాల్గొని గ్రామపంచాయతీ నిర్ణయించిన రూ.లక్ష కంటే ఎక్కువ పాట పాడి కైవసం చేసుకోవాలని ఈవో బలరాం రెడ్డి సూచించారు.సై బజార్ వేలంలో పాల్గొనదలచిన వారు రూ.పదివేల ధరావత్ పెట్టి సవాలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ, శేఖర్ గౌడ్‌తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

తూప్రాన్‌కు జూనియర్ సివిల్ కోర్టు మంజూరు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్‌కు జూనియర్ సివిల్ కోర్టు మంజూరు పాత హాస్టల్ భవనాన్ని పరిశీలించిన తూప్రాన్ ఆర్డివో జయచంద్రారెడ్డి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తూప్రాన్ పట్టణానికి నూతనంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరీ చేసిన సందర్భంగా పాత హాస్టల్ భవనాన్ని ఆర్డీవో జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. తూప్రాన్‌లో జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేయుటకు తాత్కాలికంగా తూప్రాన్ పట్టణంలోని పుట్టకోట సమీపంలోని పాత ప్రభుత్వ హాస్టల్ భవనాన్ని తాత్కాలికంగా కోర్టు వ్యవహారాలు కొనసాగించుటకు రెవెన్యూ డివిజన్‌లోని వివిధ అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ కలిసి పాత హాస్టల్ భవనం కోర్టు ఏర్పాటుకు అనువుగా ఉందని పలువురు అభిప్రాయ పడ్డారు. అయితే ఈ శనివారం జిల్లా జడ్జి లక్ష్మీ శారద పరిశీలించిన తర్వాత తుది నిర్ణయం ఉంటుందని ఆర్డీవో తెలియ జేశారు. తాత్కాలిక కోర్టు ఏర్పడిన తరువాత శాశ్వత కోర్టు బిల్డింగ్ నిర్మాణంనకు 5 ఎకరాల విశాల స్థలంను కేటాయించుట జరుగుతుందని కూడా తెలియ జేశారు. వీరితో పాటు స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, స్థానిక తహశీల్దార్ విజయలక్ష్మి, అడ్వకేట్స్ శ్రీనివాస్, అశోక్, పీఆర్ ఇంజనీర్ మధుసూధన్, తూప్రాన్ ఎస్ఐ శివానంద, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
- మండలంలో కలెక్టర్ కస్మిక తనిఖీ
- ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్








నవతెలంగాణ-చిలిపిచేడ్

చిలిపిచేడ్ మండల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.గురువారం మండల కేంద్రంలో ప్రతి వీధి తిరుగుతూ అధికారులకు ముచ్చెమటలు పట్టించారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం, ఉన్నత పాఠశాల,ఎరువుల కేంద్రం, అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ్రాహుల్ రాజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని తహసీల్దారుతో ధరణి దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని కలెక్టర్ పరిశీలించి,పరిష్కరించేందుకు తగు సూచనలు చేశారు. ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వారం రోజుల్లో, పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ మేరకు మండల తహసీల్దార్ రోజువారీగా విభజించుకొని పరిష్కారం చేయాలని ఆదేశించారు.అదనపు సమయం కేటాయించి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. అగ్రో రైతు సేవా కేంద్రం ఎరువుల దుకాణాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్ను, గోదాంలోని ఎరువుల నిలువలను పరిశీలించారు. రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నావని ఎలాంటి కొరత లేదని తెలిపారు. జిల్లావ్యాప్తంగా యూరియా 10168 మెట్రిక్ టన్నులు, డీఏపీ 704 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 4417 మెట్రిక్ టన్నులు, పొటాష్ 373 మెట్రిక్ టన్నులు, సూపర్ ఫాస్పేట్ 285 మెట్రిక్ టన్నులు అన్నీ కలిపి 15947 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతుసేవా కేంద్రాలు డీసీఎంఎస్ కేంద్రాలు, ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఉపాధ్యాయులు అందుబాటులో ఉండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని హెచ్చరించారు. 3 సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోవింద్, తహసీల్దార్ ముసాదిక్, ఎంపీడీవో ఆనంద్, ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ, ఏపీవో శ్యామ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- కొత్త చట్టాల పై ముగిసిన శిక్షణా తరగతులు
- జిల్లా ఎస్.పి డా.బాలస్వామి





నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

దేశంలోని నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్.పి డా.బి.బాలస్వామి అన్నారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం-2023 పై జిల్లాలలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి నిర్వహించిన శిక్షణా తరగతులు నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ.ఎస్.మహేందర్ అధ్వర్యంలో జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి జిల్లా ఎస్.పి డా.బి.బాలస్వామి హాజరై అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి డా. బి బాలస్వామి మాట్లాడుతూ జూలై ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తంగా భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం-2023 చట్టాలు అమలులోకి వస్తున్నాయని అన్నారు. ప్రతీ పోలీస్ అధికారి, సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో శిక్షణా తరగతులు నిర్వహించామని తెలిపారు. కొత్త చట్టాలు అమలు జరిగిన వెంటనే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో, శిక్షలలో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు ఈ కొత్త చట్టాలు వీలుగా ఉంటాయన్నారు. అధికారులు, సిబ్బంది కొత్త చట్టాలను నేర్చుకొని అవగాహన పెంచుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నూతన చట్టాలపై పోలీసు అధికారులు, సిబ్బందికి శిక్షణా తరగతులను నిర్వహించి, శిక్షణా తరగతుల నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేసిన అధికారులను అభినందించారు. శిక్షణ కాల సమయంలో సమయపాలన పాటిస్తూ అందరికీ అర్థమయ్యేలా తరగతులు బోధించిన డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ మధుసూధన్ గౌడ్, రేణుకా రెడ్డి అల్లాదుర్గ్ సి.ఐ, కె.శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట ఎస్.ఐ, శంకర్ పెద్ద శంకరంపేట ఎస్.ఐ, బాలరాజు చేగుంట ఎస్.ఐ, సహాయ సిబ్బంది కానిస్టేబుళ్లు వై.అనిల్ కుమార్, ఐటీ సెల్ సయీద్, ఐటీ సెల్ జిల్లా ఎస్.పి డా.బి బాలస్వామి అభినందించారు.

ముళ్ల పొదలను తొలగించిన గ్రామపంచాయతీ అధికారులు




నవతెలంగాణ-నిజాంపేట

వర్షాకాలం నేపథ్యంలో మండల కేంద్రంలోని దళిత వాడలోని చిలకలమ్మ గుడి నుంచి నస్కల్ ఎక్స్ రోడ్ వరకు ప్రధాన డ్రైనేజీ ఇరువైపులా ఉన్నటువంటి ముళ్ళ పొదలను జేసీబీ సహాయంతో తొలగించడం జరుగుతుందని గ్రామ స్పెషల్ అధికారి స్థానిక తహసీల్దార్ సురేష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురికి నీళు నిలువ ఉండకుండా ముందస్తు తగు జాగ్రత్తలు చేపట్టామన్నారు. గ్రామ ప్రజలు కూడా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాలలో నీటి తొట్టిలను శుభ్రం చేసుకోవాలని వాటిలో నీళ్లు నిలవకుండా చూడాలని సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, అతిసార వ్యాధి లాంటి వ్యాధులు ప్రబలే అవకాశముందని గ్రామ ప్రజలు తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు, పారిశుద్ధ కార్మికులు రవి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా ఆపేదెట్లా



- పభుత్వ ఆదాయానికి గండి పట్టించుకోని అధికారులు
- అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని పలువురు వేడుకోలు

నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కొందరు అక్రమార్కులు అనుమతులు లేకుండా కూడా ఇసుక రవాణా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని కొంతమంది లారీ యజమానులు ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండానే ఇసుక రవాణా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవేళ అనుమతి తీసుకున్నా కూడా పర్మిట్కు మించి అధికంగా ఇసుక లోడ్ చేస్తున్నారని ప్రభుత్వానికి కట్టవలసిన రుసుము కట్టలేక పోతున్నారు. 26 టన్నులకు పర్మిషన్ తీసుకొని దాదాపు 40 టన్నుల వరకు ఇసుకను తరలిస్తున్నారు. రోజుకు వందల కొద్ది ఇసుక లారీలు నిజాంపేట మీదుగా నడుస్తుంటాయి. ఒక మండల్ పేరుపైన పర్మిషన్ తీసుకుని వేరే మండలాలకు సప్లై చేస్తున్నారు. డెలివరీ చేయవలసిన తేది కాకుండా ఇష్టం వచ్చిన తేదీలలో అన్లోడ్ చేస్తున్నారు. లారీలకు నంబర్ ప్లేట్లు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారు. సంబంధిత అధికారులు అక్రమ ఇసుక రవాణా పై స్పందించి ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి తోడ్పడాలని అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుచున్నారు.



నవతెలంగాణ
సిద్దిపేట
4
శుక్రవారం | 28 జూన్ 2024 | www.navatelangana.com

సారూ.. జర పింఛన్ ఇవ్వరా.....!

నెల రోజులు గడుస్తున్న అందని ఆసరా పింఛన్
పింఛన్ వస్తేనే దావఖాన మందులు కొనుక్కుంటాం



నవతెలంగాణ మిరుదొడ్డి

ఆసరా పింఛన్ రాకపోవడంతో పింఛన్ దారులు అయోమయంలో ఉన్నారు. కొంతమంది పింఛన్ వస్తేనే కానీ దావఖాన మందులు, బుక్కెడు బువ్వ తినే వాళ్ళ ఎంతోమంది ఉనారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్దారులకు పింఛన్ ఎప్పుడు వస్తుందో రాదు అని ఆందోళన చెందుతున్నారు. నెలరోజులు పూర్తయిన నేటికీ పింఛన్ రాకపోవడంతో పింఛన్దారులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు. ఎన్నికల ముందు ఒకటి తారీకు రాగానే పింఛన్ వేసేవారు కానీ నేడు 27వ తేదీ నేటికీ పింఛన్ రాకపోవడంతో పింఛన్దారులకు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు. ఉన్నత అధికారులు చొరవ తీసుకొని పింఛన్దారులకు తప్పనిసరిగా పింఛన్ అందించాలని లబ్దిదారులు కోరుతున్నారు.

నిలిచిన నీరు..వాహనదారుల అవస్థలు

అర్ధాంతరంగా నిలిచిన రోడ్డు నిర్మాణ పనులు
అధ్వానంగా బేగంపేట ప్రధాన రోడ్డు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రం నుంచి బేగంపేట వెళ్లే ప్రధాన రోడ్డుపై గుంతలమయమై నీరు నిలిచి అధ్వానంగా మారింది.దీంతో వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు.శాసనసభ ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి.చిన్నపాటి వర్షానికే రోడ్డుపై నీరు నిలిచిపోయింది.వాహనదారులు ప్రమాదపుటంచున ప్రయాణం చేస్తున్నారు. సంబంధిత గుత్తేదారు అర్ధాంతరంగా రోడ్డు పనులు నిలిపివేయడంతో వాహనదారులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లాధికారులు చిత్తశుద్ధితో అర్ధాంతరంగా నిలిచిన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు

ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ ఎంపికపై హర్షం

నవతెలంగాణ-బెజ్జంకి

పార్లమెంట్లో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ ఎంపికవ్వడం హర్షనీయమని కాంగ్రెస్ నాయకుడు, న్యాయవాది చింతలపల్లి జనార్ధన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.2029లో ప్రధానిగా రాహుల్ గాంధీ బాధ్యతలు చేపడుతాడని జనార్ధన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా సమావేశం

నవతెలంగాణ -నంగునూరు



భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సత్తు తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం నంగునూరు మండలంలో నిర్వహించారు.కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కదవేరి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా తుక్కుగూడ సభలో మాట్లాడిన ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15వ తేదీ లోగా చెల్లించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, క్రిష్టా ,కార్యదర్శి మార్కంటి ఎగొండ, సోషల్ మీడియా కన్వీనర్ లంబ నాగరాజు, నంగునూరు బీజేపీ మండలాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, అధ్యక్షులు జీడిపల్లి రజనీకాంత్ రెడ్డి, పేరాల తిరుపతిరావు, సీనియర్ నాయకులు రజనీకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో అసిస్టెంట్ వంట మనిషి కావలెను

నవ తెలంగాణ - మిరుదొడ్డి



మిరుదొడ్డి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్లో అసిస్టెంట్ వంట మనుషి పోస్టులు ఖాళీ ఉన్నాయని ఎస్ఓ స్వర్ణలత తెలియజేశారు. ఖాళీగా ఉన్న రెండు పోస్టులకు వేరువేరుగా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 28వ తేదీన నుంచి జులై రెండో తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేవారు కనీసం ఏడో తరగతి పాసై ఉండాలని తెలియజేశారు. దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫోటో, ఏడవ తరగతి పాస్ అయిన సర్టిఫికెట్స్ జత చేయాలన్నారు.

మృతుల కుటుంబాలకు ప్రతాపరెడ్డి పరామర్శ

నవతెలంగాణ - కొండపాక



కొండపాక మండలంలో మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలను బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి బుధవారం పరామర్శించారు. విశ్వనాథపల్లిలో గొడుగు చంద్రం అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలను ఆర్థిక సహాయం చేశారు. దుద్దెడలో కొంక ప్రభాకర్ అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అయన వెంట బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

డిగ్రీ అమ్మాయిలకు హాస్టల్ వసతి

నవ తెలంగాణ- గజ్వేల్



స్థానిక గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర సముదాయంలో ఈ సంవత్సరం నుండి కో ఎడ్యుకేషన్ అయినందున అమ్మాయిలకు కూడా అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అంతే కాకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గజ్వేల్లో దోస్త్ ద్వారా16019 అనే కళాశాల కోడ్ నుండి అడ్మిషన్ పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బీసీ, యస్సీ,యస్టీ వెల్ఫేర్ హాస్టల్ సదుపాయం కలదని వివరించారు. అంతే కాకుండా గజ్వేల్ పరిసర ప్రాంతాలలో ఎక్కడ లేని యన్సీసీ అవకాశాన్ని బాలురతో పాటు బాలికలు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీజ్ చేసిన ఇసుక వేలం

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో 150 ట్రిప్పుల అక్రమ ఇసుకను రెవెన్యూ, పోలీస్ అధికారులు సీజ్ చేయడంతో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్యామ్, ఆధ్వర్యంలో గురువారం ఇసుక వేలం పాట నిర్వహించారు .ఇసుక వేలంలో 150 ట్రిప్పుల ఇసుకను రూ. 2 లక్షల 65 వేల ఆదాయం వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు.

మాజీ సీఎం కేసీఆర్ మరింత ఉత్సహం నింపారు

బీఆర్ఎస్ నాయకుడు తాళ్లపల్లి స్వామి

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రజల సంక్షేమం కోసం పాటు పడాలని మాజీ సీఎం కేసీఆర్ తెలుపుతూ బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత ఉత్సహం నింపారని బీఆర్ఎస్ రేగుల పల్లి గ్రామ శాఖాధ్యక్షుడు తాళ్ల పల్లి స్వామి గురువారం తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ను ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలిసామని బీఆర్ఎస్ నాయకుడు తాళ్లపెల్లి స్వామి తెలిపారు.

ప్రశాంత్ కుటుంబానికి మాజీ ఉపసర్పంచ్ పరామర్శ

నవ తెలంగాణ - మిరుదొడ్డి



ఇటీవల ఆకస్మికంగా బావిలోపడి అకాల మరణం చెందినటువంటి గ్రామ యువజనసంఘ నాయకుడు,సాంఘిక సేవకుడు కుమ్మరి ప్రశాంత్ కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ మాజీ ఉపసర్పంచ్ గురక పర్శరాములు వారి కుటుంబానికి 50కేజీల బియ్యాన్ని అందించారు, పరశురాములు తన ఉదర స్వభావాన్ని మరోసారి చాటుకున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రశాంత్ లేకపోవడం చాలా బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి బైరవచారి, పాలమాకుల అరుణ్ కుమార్, దీపంపల్లి కనకయ్య, పిట్ల జగన్, వంజరి శ్రీకాంత్, కుమ్మరి నర్సింలు,కుమ్మరి బాల్ సాయిలు , కానుగంటి భానుచందర్,బుచ్చగారి పరుశరాములు తదితరులు పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం కొండంరాజ్పల్లి సబ్ స్టేషన్లో 33 కేవీ లైన్ మరమ్మతులు ఉన్నందున నంగునూరు మండలంలోని కొండంరాజ్ పల్లి, గట్ల మల్యాల, ఖాతా, ఘనపూర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని సిద్దిపేట టౌన్ ఏడీఈ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఉదయం 08:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ అంతరాయం ఏర్పడినందుకు ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు.

ఎరువులు, విత్తనాల కొరత రానివ్వం

వ్యవసాయ శాఖ అధికారితో ముఖాముఖి

నవ తెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్



సిద్దిపేట జిల్లాలో ఎనభై శాతం మేరకు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. నీటి వనరులు సమృద్ధిగా ఉన్నాయన్నారు, వీటిని సద్వినియోగం చేసుకుంటూ వ్యవసాయ రంగం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు సిద్దిపేట జిల్లా వ్యవసాయాధికారి పి.మహేష్ పేర్కొన్నారు. విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచుతూ ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తున్నామన్నారు. వానకాలం సాగు నేపథ్యంలో జిల్లా వ్యవసాయాధికారి పి.మహేష్ సమీకృత కలెక్టరేట్లో గురువారం నవ తెలంగాణతో ముఖాముఖి మాట్లాడారు.

నవతెలంగాణ: జిల్లాను వ్యవసాయపరంగా అభివృద్ధి చేసేందుకు తీసుకునే చర్యలేవి ?

వ్యవసాయ అధికారి : జిల్లాలో మల్లన్నసాగర్ కుడి కాల్వల ద్వారా (గ్రామాల చెరువులకు నీటిని) విడుదల చేసి సుమారు (లక్ష ఎకరాలు) ఎకరాలకు సాగునీరు అందగా, రంగనాయక్ సాగర్ నుండి ఎడమ కాల్వల ద్వారా (గ్రామాల చెరువులకు నీటిని) అందించడంతో ప్రస్తుతం కొంతమేరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవు అన్నారు. రైతుబంధు అధిక మోతాదులో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గిస్తే దిగుబడి పెరిగి పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. రైతుల కొరకు గ్రామాల వారీగా స్థానిక వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో శిక్షణలు, ప్రదర్శనలు, సమావేశములు చేసి రైతుల్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

నవతెలంగాణ : ఏయే పంటల సాగుపై చైతన్యం కల్పిస్తారు ?

వ్యవసాయ అధికారి : జిల్లాలో వరి, పత్తి, మొక్కజొన్న ప్రధాన పంటలు కాగా ఇతర పంటలు పప్పు దినుసులు సాగు చేస్తున్నారు. రైతులకు గిట్టుబాటు అయ్యే వరి,పత్తి, పప్పు దినుసుల ఇతర పంటలకు సాగు పెంపుకు చర్యలు తీసుకుంటున్నాము అని తెలిపారు. గతంలో జిల్లాలో వరి,పత్తి, మొక్కజొన్న ఇతర పంటలు మొత్తం కలిపి 98,891.19 లక్షల ఎకరాలలో ఉండగా ఈసారి 1,54,000 లక్షలు ఎకరాలు సుమారుగా సాగు చేస్తున్నారు. వరి, పత్తి, మొక్కజొన్న, కంది, పప్పు దినుసులు ఇతర పంటలు కలిపి సుమారు గతంలో ఎకరాలలో పత్తి పంట 1.2లక్షల పంట చేస్తే ఈ సంవత్సరం పత్తి పంట సుమారు 1.8లక్షల వరకు వేస్తున్నారు. గత సంవత్సరం వరి పంటలు 21లక్షల ఎకరాలు వేసినారు. మరి ఈ సంవత్సర కాలంలో సుమారుగా 3లక్షలు వేస్తున్నారు. గత సంవత్సరం మొక్కజొన్న 44వేల పంటలు ఇప్పుడు మొక్కజొన్న 60 వేలు, గత సంవత్సరం కందులు 5400 ఈ సంవత్సరం సుమారు 10వేల పంటలు. మొత్తం కలిపి 5 లక్షల 50 వేలు(5,50,000) ఎకరాలలో లక్ష్యం సిద్దిపేట జిల్లా ప్రజల్లో చైతన్య కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నమన్నారు.

నవతెలంగాణ: సేంద్రియ వ్యవసాయంపై ఏ విధంగా అవగాహన కల్పిస్తారు ?

వ్యవసాయ అధికారి : రైతులు మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడుతున్నారు. దీనివల్ల భూమి నిస్సారమైన పెట్టుబడి పెరుగుతుంది. క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహించి వారిలో చైతన్యం కల్పిస్తున్నాము. సేంద్రియ ఎరువుల పైన పచ్చిరొట్ట, జనుము, జీలుగ విత్తనాలు అందజేశాము. వీటిని వేస్తే రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించే అవకాశం ఉందన్నారు.

నవతెలంగాణ :పలు చోట్ల సిబ్బంది కొరత ఉంది సాగులో క్షేత్రస్థాయిలో సలహాలు సూచనలు అందించేందుకు తీసుకుంటున్న చర్యలు ఏవి?

వ్యవసాయ అధికారి : జిల్లాలో 127 క్లస్టర్లు ఉన్నాయి. వీటి క్షేత్రస్థాయిలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు సలహాలు అందిస్తున్నారు. వ్యవసాయం అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్న చోట ఇతర వ్యవసాయ అధికారులు సర్దుబాటు చేసి రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని రైతులకు అందుబాటులో నిత్యం ఉండేలా చేస్తున్నామని తెలిపారు.

నవతెలంగాణ: వానకాలం ప్రణాళికను ఏ విధంగా అమలు చేస్తారు?

వ్యవసాయ అధికారి : జిల్లా వ్యాప్తంగా ఈసారి (5 లక్షల 50 వేలు) లక్షల మేర వివిధ పంటలు సాగవుతాయని అంచనా వేస్తున్నాము. సాగుకు అవసరమైన విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉంచుతాము. మొత్తం (1,0,3871)మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా ఇప్పటికే (57,781) వేల టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం ఇప్పటివరకు కాంప్లెక్స్ ఎరువులు 7,2 78 ఉన్నాయి. విత్తనాల సరఫరా వరి 86 వేల క్వింటల్లో మొక్కజొన్న 2,880 పత్తి సాగుకు (343,0000) లక్షల పత్తి, కందుల, 500 క్వింటల్ అందుబాటులో విత్తనాలు ఉన్నవి. పచ్చి రొట్టె ఎరువులు ప్యాకెట్లు ఒక్కోటికి జిల్లాలో అందుబాటు 4.32380. గ్రాములు అవసరం కాగా వీటిని అందుబాటులో ఉంచామన్నారు. అదేవిధంగా పచ్చి రొట్టె, ఎరువులు కాలం అనుగుణంగా సీజన్కు 5600 క్వింటల్లు అందుబాటులో ఉన్నాయి జనుము 60 శాతం సబ్సిడీపై రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు.

నవతెలంగాణ : నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ఎలాంటి కార్యాచరణ రూపొందిస్తారు ?

వ్యవసాయ అధికారి : నకిలీ విత్తనాల సరఫరా పై నిఘా ఉంచి ఇప్పటికే 214 కిలోల పత్తి విత్తనాలు పట్టుకున్నాము. పోలీసులు వ్యవసాయ అధికారులు కలిసి సంయుక్తంగా తనకి బృందాలు ఏర్పాటు చేసి నిరోధిస్తున్నాం అన్నారు. రైతులే జాగ్రత్తగా ఉండి ప్రభుత్వ అనుమతి ఉన్న దుకాణాల్లో కొనుగోలు చేయాలి అన్నారు. జిల్లాలో రైతుబంధు పథకం చెల్లించింది. 2003 -24 వానకాలం రైతులు 319,852 మందికి చెల్లించింది రూ.313,23 కోట్లు, యాసంగి రైతులు (324,141 మందికి) చెల్లించింది రూ.312,66 కోట్లు జిల్లాలోని రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. రైతు బీమా పథకం క్రింద 1052 మందికి 52.60 కోట్లు రైతుల బీమా ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో వ్యవసాయ రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే జిల్లా అధికారులకు మండల స్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు సలహాలు, సందేహాలు తీసుకోవాలన్నారు.

రాజ్ నాయక్కు ఎస్ఎఫ్ఐకి ఎలాంటి సంబంధం లేదు

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ రెడ్డి, ప్రశాంత్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)కి గుగులోతూ రాజు నాయక్కు ఎలాంటి సంబంధం లేదని హుస్నాబాద్ ప్రభుత్వ ప్రైవేట్ యాజమాన్యలు దృష్టిలో ఉంచుకోవాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆముదలా రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.గత కొద్ది రోజులుగా ఎస్ఎఫ్ఐ పేరుతో చలామణి అవుతూ విద్యాసంస్థలను రాజు నాయక్ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని సమాచారం ఉందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం కేంద్రంలో ఎస్ఎఫ్ఐ కి గుగులోత్ రాజు నాయక్కు సంఘంతో ఎలాంటి సంబంధం లేదని యాజమాన్యలు గుర్తుంచు కోవలని సంఘం పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. సంఘం వైపు నుండి కూడా కేసులు పెడతామని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు సంఘం పేరుతో వస్తే కేసులు పెట్టాలన్నారు.

పౌర హక్కుల దినం మరిచిన అధికారులు

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్



పౌర హక్కుల దినం మరిచిన అధికారులుపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు కోదాది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం వారు నవతెలంగాణతో మాట్లాడుతూ ప్రతినెల 30వ తేదీన తహసీల్దార్ ఆధ్వర్యంలో తన పరిధిలో ఉన్న గ్రామంలో పౌర హక్కుల దినము ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశాలు ఉన్న కింది స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి రెవెన్యూ, పోలీసు,ఎంపీడీవో, మండల పరిధిలో ఉండే అన్ని శాఖల అధికారులు, డ్వాక్రా మహిళలు వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఏర్పాటు చేయాలి. దీనిలో భాగంగా దళిత గిరిజన వాడలను సందర్శించి వారి సమస్యలు తెలుసుకొని గ్రామ సావిడి వద్ద సభ నిర్వహించాలి. దళిత గిరిజనులపై, మహిళలపై అత్యాచారాలు గ్రామ బహిష్కరణ రెండు గ్లాసుల పద్ధతి దళితుల గిరిజనుల భూములు అక్రమించకుండా వీటిపై చర్చించి గ్రామంలో శాంతి భద్రతను ఏర్పాటు చేసే విధంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలి. జిల్లాలో అనేక సంఘటనలు జరుగుతున్న పౌర హక్కుల దినం గాలికి వదిలేసిన అధికారులపై చర్యలు తీసుకొని ప్రతి నెల 30వ తేదీన ప్రతి గ్రామం లో పౌర హక్కుల దినం ఏర్పాటు చేయాలని అన్నారు.

విద్యార్థులను సస్పెన్షన్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్

నవ తెలంగాణ - సిద్దిపేట



సమస్యలపై ప్రశ్నించిన విద్యార్థులను,విద్యార్థి సంఘాల నాయకులను సస్పెన్షన్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో సమస్యల పై ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ యూనిట్ కార్యదర్శితో పాటు మరో 4 మంది ఎస్ఎఫ్ఐ నాయకులపై సస్పెన్షన్ చేసి, 5 మంది పైన కేసుపెట్టి 10వేల ఫైన్ వేయటాన్ని నిరసనగా సిద్దిపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హెచ్సీయు వైస్ ఛాన్సలర్ దిష్టిబొమ్మను గురువారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే వీసీ బీజేరావుని విధుల నుంచి తొలగించాలని, సమస్యల పైన ప్రశ్నించిన వారిని సస్పెండ్ చేయడం,జరిమానా రూ.10వేల వేయడం సిగ్గు చెటని అన్నారు. గతంలో రోహిత్ వేముల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆత్మహత్య చేసుకున్నారని, ఇప్పుడు కూడా అదే పరిస్థితి దాపొరించిందని అన్నారు. వీసీని వెంటనే విధుల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్, జిల్లా కమిటీ సభ్యులు తడూరి భరత్, నాయకుడు బత్తుల అభి, హాజీమ్ నావదీప్, హర్షవర్ధన్, ప్రూతిన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి

- విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు
- సీపీ.డాక్టర్ బి.అనురాధ



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

పోలీస్ అధికారులు సిబ్బంది మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని,విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని సీపీ.డాక్టర్ బి.అనురాధ అన్నారు. గురువారం సీపీ ఆఫీస్లో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించి,అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసుల వివరాలను ఏసీపీ, సీఐలను, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న దొంగతనాల కేసులను టెక్నాలజీతో అన్ని కోణాలలో పరిశోధన చేసి ఛేదించాలని సూచించారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాలతో పాటు పేకాట, జూదం వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణిచివేయాలని సూచించారు. గంజాయి ఇతర డ్రగ్స్ కేసులలో ఎస్ఓపీ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి ఎక్కడ నుండి వస్తుంది దాని మూలాలు కనుక్కోవాలని, గంజాయి రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం లోక్సభ, ఎమ్మెల్సీ ఎన్నికలు ఇన్సిడెంట్ ఫ్రీగా నిర్వహించినందుకు పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించి అప్రిసియేషన్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, శ్రీనివాస్, రవీందర్, సుమన్ కుమార్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంవత్సరం గడిచినా చేతికందని కళ్యాణలక్ష్మీ

నవతెలంగాణ-కోహెడ



కళ్యాణలక్ష్మీ ధరఖాస్తు చేసి సంవత్సరం గడుస్తున్నప్పటికి కళ్యాణలక్ష్మీ చెక్కు చేతికందడం లేదని మండలంలోని వింజపల్లి గ్రామానికి చెందిన నంగునూరి అంజయ్య బోరున విలపిస్తున్నాడు. గురువారం బాధితుడు మాట్లాడుతూ నా కూతురు నంగునూరి అర్చనకు2022 డిసెంబర్17వ తేదీన వివాహం జరిగిందని,2023 మార్చిలో కళ్యాణలక్ష్మీకి ధరఖాస్తు చేశానని సంవత్సరం నుంచి తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాల చుట్టు తిరుగుతున్నానన్నారు. ఇటీవల తహసీల్దార్ కార్యాలయంలో అడగగా కళ్యాణలక్ష్మీ ఆన్లైన్ చేసిన ఫైల్ కనిపించడం లేదని మరోకమారు వాటిని తీసుకురావాలని రెవెన్యూ అధికారులు సూచించారన్నారన్నారు. అలాగే సంబంధిత పత్రాలను మరల ఇచ్చానన్నారు. దీంతో ఫోన్లో తహశీల్దార్ రేణుకను వివరణ కోరగా ఎప్పటికప్పుడు పై అధికారులకు పంపిస్తున్నామన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో ఎలాంటి జాప్యం జరగడం లేదన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నుంచి ఖాళీ చేయించడం సరైంది కాదు

- నిరుపేదలకు ఇవ్వాల్సిందే
- బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం ఖమ్మంపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న వారిని అధికారులు ఖాళీ చేయించడం సరైంది కాదని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం ఆయన ఖమ్మంపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించి లబ్ధిదారులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోని కేసీఆర్ ప్రభుత్వం ఖమ్మంపల్లి గ్రామంలో 60 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి 41 ఇండ్లను నిరుపేద వారికి కేటాయించడం జరిగిందన్నారు. ఎన్నికలు సమీపించిన క్రమంలో ఎన్నికల కోడ్ రావడంతో మిగిలిన 19 ఇండ్లను కూడా లబ్దిదారులను ఇండ్లకు పంపించడం జరిగిందన్నారు. 19 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నిరుపేదలు నివాసం ఉంటున్నారన్నారు.వారిని అధికారులు ఖాళీ చేయించడం సరైనది కాదన్నారు. మానవతా దృక్పథంతో నిరుపేదలైన వారికి ఇళ్లను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వారికి ఇండ్లు కేటాయించే వరకు అండగా ఉంటానని పేర్కొన్నారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులున్నారు.



జంతర్ మంతర్ వద్ద మహాధర్నా, పార్లమెంట్ ముట్టడి

- పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మద్దూరు



కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న అవకతవకలుతోపాటు నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్,ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు.అనంతరం పార్లమెంట్ ముట్టడి చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బనక శివరాజ్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్లు పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక అవకతవకలు చేస్తూ, అదే విధంగా నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో బీజేపీ ఎంపీల,ఎమ్మెల్యేల, కుటుంబ సభ్యులకు కోసమే నీట్ పేపర్ లీక్ చేశారని వారన్నారు. దేశ చరిత్రలో చీకటి రోజుగా మిగిలిపోతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, యూత్ మండల అధ్యక్షులు హరీష్ గౌడ్, బనక ప్రభాకర్ యాదవ్, హరికృష్ణ, యాకన్న, ప్రవీణ్ యాదవ్, అభిరాం నాయక్, రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది

- బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు సిలివెరి మల్లారెడ్డి



నవతెలంగాణ-తొగుట

ప్రభుత్వ పాఠశాలల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు సిలివెరి మల్లారెడ్డి మండిపడ్డారు. గురువారం మండలంలోని జప్తి లింగారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సూచన మేరకు తన సొంత నిధులతో విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. గత 15, 20 సంవత్సరాలుగా పాఠశాల లో విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీంతోపాటు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై శ్రద్ధ వహించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరించడం సరి కాదన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లారెడ్డి మాట్లాడుతూ అడగగానే తమ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేసినందుకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలియజేశారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు రాకుండా వారు కృషి చేయడం సంతోషకరమన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మాజీ మండల అధ్యక్షుడిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 28 జూన్ 2024 | www.navatelangana.com

ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మండలంలో నిర్మించాలి

- -ఎమ్మెల్యే కవ్వంపల్లికి రాసూరి వినతిపత్రమందజేత
- - 25 ఏకరాల ప్రభుత్వ భూమి ఉందంటూ విజ్ఞప్తి



నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్యనందించడానికి నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ నిర్మాణం బెజ్జంకి మండల కేంద్రంలో చేపట్టాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వినతిపత్రమందజేసినట్టు గురువారం మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఆర్టీఐ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్ తెలిపారు. బెజ్జంకి శివారులోని సర్వే నంబర్ 962 యందు ఇటీవల ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న సుమారు 25 ఏకరాల భూమి అందుబాటులో ఉందని ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ నిర్మాణానికి వినియోగించాలని ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేసినట్టు రాసూరి మల్లికార్జున్ తెలిపారు.

మంత్రిని కలిసిన నాయకులు



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట జిల్లా పరిషత్ సమావేశానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్‌ని పట్టణం కౌన్సిలర్లు సాకి బాల్ లక్ష్మీ,ఆనంద్, బుచ్చి రెడ్డి, రియాజ్‌లు కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవ దళ్ జనరల్ సెక్రటరీ గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అత్తు ఇమ్మమ్,పట్టణ ప్రధాన కార్యదర్శి మధు, సిద్దిపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గాయస్, రాషాద్, నజ్జ్ తదితరాలు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘం నాయకులపై చర్యలు తీసుకోవడం హేయమైన చర్య

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి రాజేష్



నవతెలంగాణ-జహీరాబాద్

హైదరాబాదులోని యూనివర్సిటీలో గల విద్యార్థి సంఘం నాయకులపై యూనివర్సిటీ యజమాన్యం చర్యలు తీసుకోవడం ఏమైనా చర్యని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ.రాజేష్ అన్నారు. గురువారం జహీరాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మేము రెండు అన్ని అందించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకత్వం, విద్యార్థి సంఘం అధ్యక్షుడుతో. పాటు మరో 04 సస్పెన్షన్ చేసి, 05 మందికి విధించిన రూ.10వేలు ఫైన్‌నీ ఎత్తివేయాలనీ డిమాండ్ చేశారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వీసీ గెస్ట్ హౌస్ ముందు స్టూడెంట్స్ యూనియన్ హక్కుల కోసం నిరసన తెలియజేసినందుకుగాను, విద్యార్థుల చేత ఎన్నుకోబడ్డ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ , మాజీ విద్యార్థి సంఘం నాయకులను , ఎస్ఎఫ్ఐ నాయకులను మొత్తం ఐదుగురిని క్యాంపస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టుగా యూనివర్శిటీ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ నిరసన తర్వాత విద్యార్థుల పైన పోలీసు కేసులు పెట్టడమే కాకుండా విద్యార్థులను యూనివర్శిటీ నుంచి వెలివేస్తు సస్పెన్షన్ నిర్ణయం తీసుకుంది. సస్పెన్షన్ కాబడ్డ ఈ ఐదుగురు కూడా చాల నిరుపేద కుటుంబాల నుంచి అట్టడుగు వర్గాల నుంచి వచ్చినవారు. ఈ సస్పెన్షన్ తో వారి చదువులు, స్కాలర్షిప్లు అన్నీ ప్రశ్నార్థకంలో పడనున్నాయి. ఇదే విశ్వవిద్యాలయంలో ఎనిమిదేళ్ళ కిందట ఏ విధంగా రోహిత్ వేములను ఇదే రకంగా వెలివేసి అతని హత్యకు యూనివర్శిటీ యాజమాన్యం కారణం అయిందో మనకు తెలిసిందే. యూనివర్శిటీలో ప్రస్తుత పరిస్థితులు ఇదే విధంగా రావడం యూనివర్శిటీలో మళ్ళీ పెరుగుతున్న నిరంకుశత్వాన్ని , అణచివేతను ఎలుగెత్తి చాటి చెప్తున్నాయి అన్నారు .ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి విష్ణువర్ధన్ నాయకులు మహేష్ , రఘు, మల్లేష్ , బంటీ తదితరులు పాల్గొన్నారు.

పభుత్వం మారినా బీఆర్ఎస్ లీడర్లదే హావా....!

- అమ్మ ఆదర్శ కమిటీలు వారికే వత్తాసు
- నిరాశలో కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ- దుబ్బాక

దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్నట్టుగా ఉంది దుబ్బాకలో కాంగ్రెస్ శ్రేణుల పరిస్థితి.సహజంగానే రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులదే హవా కొనసాగుతుంది.కానీ..సిద్ధిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది.ప్రతీ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు,ఇతర కార్యక్రమాలు ఆ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జిల చేతుల మీదుగానే జరగాలని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చినా...క్షేత్రస్థాయిలో అమలు జరగడం లేదు.సీఎం ఆదేశాలను అధికారులు బేఖాతరు చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్నా.. దుబ్బాక నియోజకవర్గంలోని పలు శాఖల అధికారులు కాంగ్రెస్ ఇంచార్జి మాట వినట్లేదని, నేటికీ బీఆర్ఎస్ నాయకులకే వంత పాడుతున్నారని మండలంలో జోరుగా చర్చ జరుగుతోంది.

అధికారుల సహకారంతోనే బీఆర్ఎస్ లీడర్ల హావా..!గత ప్రభుత్వం మారి రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై దాదాపు ఎనిమిది నెలలు కావస్తున్నాయి.అయినా నేటికీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు జోరు తగ్గట్లేదు.ఇందుకు అధికారుల సహకారం కూడా సంపూర్ణంగానే ఉందన్న వాదన బలంగా వినిపిస్తోంది.దీంతో పదేళ్లుగా అధికారం లేకున్నా... పార్టీ కోసం కష్టపడ్డ కాంగ్రెస్ శ్రేణుల్లో తమ ప్రభుత్వం వచ్చిందన్న సంతోషం మూన్నాళ్ల ముచ్చటగానే మారింది.అధికారుల తీరుపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది.

అమ్మ ఆదర్శ కమిటీలు బీఆర్ఎస్ కే వత్తాసు ...?గత పదేళ్లుగా బీఆర్ఎస్ కు అనుకూలంగా పనిచేసే వారినే కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు,సభ్యులుగా నియమించిందని దీంతో వారు బీఆర్ఎస్ లీడర్లకే అంట కాగుతున్నారని కాంగ్రెస్ నాయకులు రుస రుసలాడుతున్నారు.పలు కాంట్రాక్టు పనుల్లోనూ అమ్మ ఆదర్శ కమిటీలు బీఆర్ఎస్ లీడర్ల కే వత్తాసు పలుకుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గంలో పర్యటించడం లేదని,కాంగ్రెస్ శ్రేణులను పట్టించుకోవడంలేదని కిందిస్థాయి క్యాడర్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ గందరగోళ పరిస్థితుల్లో నియోజకవర్గంలోని కాంగ్రెస్ లీడర్లు,శ్రేణులు తీవ్ర నిరాశలో ఉన్నారు.నేటికీ బీఆర్ఎస్ నాయకులకే అధికారులు,సిబ్బంది సహకరిస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు మండిపడుతున్నారు.సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలని కాంగ్రెస్ లీడర్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

11వ పీఆర్సీ ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

మునిసిపల్ కార్మికులను విస్మరిస్తున్న ప్రభుత్వం కార్మికుల ధర్నాతో దద్దరిల్లిన మున్సిపల్



నవతెలంగాణ-సంగారెడ్డి

మున్సిపల్ కార్మికులకు 11వ పీఆర్సీ ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కమిషనర్ సీఐటీయూ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ మున్సిపల్ లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని, ఆ లోపు 11వ పీఆర్సీ ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం పట్ల నిరంతరం శ్రమిస్తున్నా మున్సిపల్ సిబ్బంది అడుగడుగునా వివక్షతకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించబోయే కనీస వేతనం రూ.26,000/-లుగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జీఓఆర్టి నెం.60, 63 లలో నిర్ణయించిన విధంగా కేటగిరీల వారి వేతనాలను అమలు చేయాలన్నారు. జీఓఆర్టి నెం. 1037లో ప్రతిపాదించిన మున్సిపాల్టీలలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలనే నిర్ణయాలను ఉపసంహరించుకోవాన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగానే తెలంగాణాలో కూడా రూ.21,000/-ల వేతనం చెల్లించాలన్నారు. కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలన్నారు. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, దహన సంస్కారాలకు రూ.30,000/-లు ఇవ్వాలన్నారు. వయస్సు మీరిన, అనారోగ్యానికి గురైన కార్మికునికి రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజు, సుగుణమ్మ, నరసమ్మ, సంగీత, శశికళ, వేణు, యాదగిరి, రాజు, సంగమేశ్వర్, లక్ష్మీనారాయణ, నరసింహులు, యాదయ్య రాజేశ్వర్, నాగరాజు, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు...

అండాశయ తిత్తిని తొలగించిన మెడికవర్ వైద్యులు





నవతెలంగాణ - రామచంద్రాపురం

అతి పెద్ద అండాశయ తిత్తిని మహిళ కడుపు నుంచి చందానగర్ మెడికవర్ వైద్యులు విజయవంతంగా తొలగించారు. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ మిథున మాట్లాడుతూ ఇటీవల శ్వాస తీసుకోవటంలో తీవ్రమైన ఇబ్బంది నడవలేకపోవడం మరియు పొత్తికడుపు పెద్దగా మారటం వంటి సమస్యలతో 40 ఏళ్ల సుజాత చందానగర్‌లోని మెడికవర్ హాస్పిటల్స్‌కు వచ్చిన వెంటనే తదుపరి పరీక్షల కోసం ఆమెను హాస్పిటల్‌లో చేర్చుకున్నారు. ఆమెకు చేసిన స్కానింగ్‌లో పొత్తికడుపు నుంచి బొడ్డు ప్రాంతం వరకు పెద్ద తిత్తి (సిస్ట్) వున్నట్లుగా వైద్యులు గుర్తించారు. ఇది చాలా పెద్ద అండాశయ తిత్తి. జననేంద్రియాల పరీక్షలో, గర్భాశయం సాధారణంగా ఉన్నట్లు గుర్తించబడింది.తిత్తి ద్రవ్యరాశి కారణంగా కుడి ఫోర్నిక్స్ లేకుండా పోయింది. కణితి గుర్తులు సాధారణ పరిమితిలో ఉన్నాయి. కుడి వైపు ఒక పెద్ద అడ్నెక్సల్ తిత్తి కనిపించింది. ఎడమ అండాశయం ఎటువంటి అసాధారణతను చూపలేదు, శస్త్రచికిత్సకు సంబంధించిన అన్ని ఇతర పరీక్షలు సాధారణ పరిమితుల్లోనే ఉన్నాయనీ అన్నారు. ఆమెకు ఆపరేషన్ చేయటంతో పాటుగా క్యాన్సర్ అవకాశాలను ఆమె తోసిపుచ్చారు. ఇప్పటివరకు తాము తొలగించబడిన అతిపెద్ద తిత్తి ఇదేనని వైద్య బృందం పేర్కొంది. దీనిని తొలగించటం కోసం ఓపెన్ సర్జరీ చేశారు. టోటో పద్ధతిలో ఈ తిత్తి తొలగించబడింది. రోగి తిత్తి 10 కిలోల బరువు ఉందనీ ఓపెన్ సర్జరీ ద్వారా దాదాపు 45 నిమిషాలలో ఈ తిత్తి తొలగించేశామని అన్నారు. ఈ తిత్తి పరిమాణం పెద్దగా వుంది అని శస్త్రచికిత్స జరిగిన రోజు రోగిని నడిపించామని, మరుసటి రోజు పూర్తి ఆహారం తీసుకోవడం ప్రారంభించారని డాక్టర్ చెప్పారు. చాలా మంది మహిళలు కాస్త కడుపు నొప్పి ఉండి పీరియడ్స్ రెగ్యులర్‌గా ఉండటంతో సమస్యను గుర్తించలేరు. దురదృష్టవశాత్తూ కొందరికి ఇది క్యాన్సర్‌గా మారవచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం వుందని అన్నారు. సాధారణంగా రుతుక్రమం ఆగిన స్త్రీలలో లేదా యుక్తవయస్సులో ఉన్న బాలికలలో తిత్తులు కనిపిస్తాయి అని తెలిపారు. ఆరు నెలల క్రితమే రోగికి పొట్ట పెరగటం ప్రారంభమైనది. అయితే ఆమెకు 2 సంవత్సరాల క్రితమే శస్త్రచికిత్స సూచించారు కానీ, ఇబ్బందికర లక్షణాలు లేకపోవటంతో ఆమె దానిని విస్మరించారని రోగి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవితేజ న్యూరాలజిస్ట్ పాల్గొన్నారు.

పాడి రైతులను మోసం చేయడం తగదు

- సూపర్‌వైజర్‌లను పాలకేంద్రం గదిలో తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన రైతులు
- ఫ్యాట్ శాతం తక్కువగా ఇస్తున్నారని ఆందోళన





నవతెలంగాణ-కోహెడ

పాడిరైతులను కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ మోసం చేస్తుందంటూ గురువారం కంపెనీ సూపర్‌వైజర్ కర్నాకర్ రెడ్డి, డాక్టర్ ప్రసన్నకుమార్‌లను పాలకేంద్రం గదిలో తాళం వేసి పాడిరైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మెనేజర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలరేటు భారీగా తగ్గించారని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఆరు నెలలలో సుమారు 7 రూపాయలు తగ్గించారని పాల ప్యాకేట్‌ల రేటు, పెరుగు రేట్లు పలు రకాల పాల వస్తువుల రేట్లు భారీగా పెంచుకుంటు రైతులను నట్టేట ముంచుతున్నారన్నారు. రైతులు మూగజీవులైన పశువులతో మెదిలి, సేవ చేసి పాలను ఉత్పత్తి చెస్తే కరీంనగర్ డైరీ వత్యాసంగా వ్యవహారిస్తుందన్నారు. విజయ, ముల్కనూర్ డైరీ రేట్లకు భిన్నంగా కరీంనగర్ డైరీ రేట్లు ఉన్నాయన్నారు. రైతులు మెనేజర్ శ్రీనివాస్‌రెడ్డిని ఫోన్‌లో సమాచారం అడగగా పొంతనలేని సమాచారం ఇచ్చారని పాడిరైతులు ఆసహనం వ్యక్తం చేశారు.

జిల్లా కోఆప్షన్ సభ్యునికి ఘన సన్మానం



నవ తెలంగాణ- రాయపోల్

సిద్దిపేట జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ప్రస్తుత జడ్పిటిసిలు ఎంపీపీ లకు ఈ సమావేశమే చివరి సమావేశం కావడంతో జడ్పిటిసిలు, ఎంపీపీలకు, జిల్లా కోఆప్షన్ సభ్యులకు ఘన సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన జిల్లా కోఆప్షన్ సభ్యులు, దౌల్తాబాద్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రహీమోద్దీన్ కు జిల్లా సర్వసభ్య సమావేశం సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ చేతుల మీదుగా ఘన సన్మానం చేసి జ్ఞాపకం అందజేశారు. ఈ సందర్భంగా రహీమోద్దీన్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సిద్దిపేట జిల్లా కో ఆప్షన్ సభ్యులుగా సేవలందించానని గత బీఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమంలో తన వంతు పాత్ర పోషించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తూ పరిష్కరించడానికి కృషి చేయడం జరిగిందన్నారు. ఈ ఐదు సంవత్సరాలు కాలంలో మాకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసిలను, ఎంపీపీలను, కోఆప్షన్ సభ్యులను సన్మానం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ తన్నీరు మంత్రి హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

జోగిపేటలో పోలీసుల నాకాబంది



నవతెలంగాణ జోగిపేట

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం రాత్రి జోగిపేట పట్టణంలోని హనుమాన్ చౌరస్తాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా నాకాబంది కార్యక్రమాన్ని జోగిపేట ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని పోలీసులు నిర్వహించారు. వాహనాల చెకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ధ్రువ పత్రాల పరిశీలన చేశారు.

జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ముట్టడి



నవ తెలంగాణ - సిద్దిపేట

జాతీయ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని, ఎన్టీఏని రద్దు చేయాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నుంచి పార్లమెంట్ ముట్టడిలో భాగంగా సిద్దిపేట జిల్లా నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగులపై ఉక్కుపాదం మోపుతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా 23 లక్షల50 వేల మంది విద్యార్థుల జీవితాలను పణంగా పెట్టి, కేవలం14మంది ఎంపీల కోసం పేపర్ లీక్ చేసిన మోదీ ప్రభుత్వం, కేంద్ర విద్య శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. విద్య, వైద్య రంగంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే విద్యార్థుల పక్షన మాట్లాడాలని డిమాండ్ చేశారు